Regd. No. HNL. 1
21.1.1994 శుక్రవారం, 10 పేజీలు, సంపుటి: 66, సంచిక: 2, విడిప్రతి: రు.2.00 లు

జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి.

రాజ్యసభ టిక్కెట్ల పంపకం

పివి భావి వ్యూహానికి సూచిక?

రాజ్యసభ టిక్కెట్ల విషయం ఇంకా అస్పష్టంగానే వుంది. ఈ వార్త వ్రాసే సమయానికి(20 తేది రాత్రి) కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీలు రెండూ ఒక నిర్ణయానికి రాలేకున్నాయి. ప్రధాని శ్రీ పివి నరసింహారావు ఎప్పుడూ లేనిది రాజ్యసభ టికెట్లు కోర వారందరినీ విడివిడిగా, వ్యక్తిగతంగా కలుసు కున్నారు. అంత మందితో

ఎన అంత తీరికగా, ఓపికగా మాట్లాడడమే విచిత్రం. ఒక్కొక్కరితో రెండేసి నిముషాలు మాట్లాడినా, అది పెద్ద వేషం క్రిందే లెక్క. రాష్ట్రంలో పార్టీ పరిస్థితి అయోమయంగా వుందన్న సంగతి తనకు తెలుసని, ఇకనుంచి పార్టీ వ్యవహారాలన్నీ తానే స్వయంగా పర్యవేక్షిస్తానని గతవారం హైదరాబాదు పర్యటనలో పివి చెప్పిన మాటలకు, ఈ స్పెషల్ ఇంటర్వ్యూలకు ఏదో అవినాభావ సంబంధం వున్నట్లే లెక్క. రాష్ట్రంలో పరిస్థితి స్వయంగా తెలుసు కోవడానికే ఆయనింత సావధానంగా చెవులప్పగించాడని వూహ. పరిస్థితి అర్థం చేసుకొని ఏమి చేస్తాడు? బాగా లేకుంటే పిసిసి అధ్యక్షుడ్ని, ముఖ్యమంత్రిని మారుస్తాడా? అది జరగని పని. పిసిసి సంగతి చెప్పలేము కాని, ముఖ్యమంత్రి మార్పు ప్రధాని ఆలోచనలో కూడా లేదు. ఎన్నికలు పది నెలల్లో పెట్టుకొని అంత మూర్ఖంగా తప్పిదం చేసే అవివేకి కాదు ఆయన. అయితే ముఖ్యమంత్రిని అదుపులో పెట్టడం, రాష్ట్రంలోని ఇతర నాయకులకు తగువైన బాధ్యతలు అప్పచెప్పడం ఆయన ఆంతర్యం కావచ్చు నంటారు.

ఇందుకు నాందిగా రాజ్యసభ టిక్కెట్ల పంపకాన్ని వాడుకుంటాడా? అది సంభవమే. రాష్ట్ర వ్యవహారాలలో పివి భవిష్యత్ వ్యూహానికి టిక్కెట్ల కేటాయింపు సూచికగా వుంటుం దంటున్నారు. శుక్రవారం ఉదయం పివి అస్సాం పర్యటనకు వెళ్తున్నారు శనివారం మధ్యాహ్నం వరకు నామినేషన్లకు గడువు వుంది. అందువల్ల అస్సాం విమాన మెక్కబోయే ముందు పేర్లు ప్రకటించ వచ్చునని భావిస్తున్నారు. ఇప్పటి వరకు అందుతున్న వార్తలను బట్టి కాంగ్రెస్‌కు లభించే ఐదు సీట్లలో

హైదరాబాదు వార్తా కథనం

మూడింటిని అగ్రవర్ణాల వారికి, ఒకటి ముస్లింకు, ఒకటి హరిజనులకు ఇస్తారని అంచనా. ఆ మూడు పేర్లలో మజ్జితులసీదాస్, ద్రోణంరాజు సత్య నారాయణ, తిక్కవరపు వెంకట్రామ రెడ్డిలు అదృష్ట వంతులుగా కన్పిస్తున్నారు. ముస్లిం కోటాలో తనకు "సన్నిహిత కుటుంబీకుడైన" ఖురేషి అనే పాత మిత్రుడికి ఇప్పించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారట. అయితే పివి దృష్టిలో ప్లానింగ్ కమీషన్ మాజీ సభ్యుడు అబిద్ హుసేన్ లేదా ఆర్థిక శాస్త్రవేత్త ఖుస్రో వున్నట్లు చెప్తున్నారు. హరిజన కోటాలో నారాయణ అనే పేరు విన్పరుతూంది. ఈ పత్రిక పాఠకుల చేతి కందేనాటికి అన్నీ తెలిసి పోతాయి. తెలుగు దేశం పార్టీ కూడా టిక్కెట్ల కేటాయింపులో ఒక నిర్ణయానికి రాలేకున్నది. వారి ప్రకటనా శుక్రవారం సాయంత్రానికి వెలువడవచ్చు.

ఇదిట్లా వుంటే: రాజ్యసభకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిని పంపాలన్న ఆలోచన ఏమైందీ తెలియడం లేదు. ఎన్నికలు రానున్న తరుణంలో విజయభాస్కరరెడ్డికి అర్థ, అంగబలాలు పుష్కలంగా సమకూర్చ గల్గిన మరొక నాయకుడి తోడ్పాటు ఎంతో అవసరమని, తన హయాంలో తెలుగు దేశానికి బలమైన స్థావరాలను కున్న జగ్గంపేట, మార్టేరులలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను ఉప ఎన్నికలలో గెల్పించ గల్గిన చాతుర్యం కల్గిన జనార్ధన రెడ్డి ప్రత్యక్ష ప్రమేయం వుంటే ఎన్నికలలో వుపయుక్తంగా వుంటుందని అధిష్టాన వర్గానికి నివేదించారు. రాజ్యసభకు తీసుకుని కేంద్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించే ప్రతిపాదన కూడా వుందని చెప్పుండినారు. అది నిజమైతే ఇప్పుడాయనకు టికెట్ రావాలి. ఏ సంగతి రేపటికి తెలుతుంది!

* * *

అత్తను తప్పించను అల్లుళ్ళ ఆరాటం!

తెలుగుదేశం పార్టీలో అల్లుళ్ల పోరు. అమ్మగారి పోరు ఎక్కువైనప్పటినుంచో "ఎవరిని ఆశ్రయించాలన్న" విషయమై తమ్ముళ్లు జుత్తు పీక్కుంటున్నారు. పార్టీ అధ్యక్షుడు ఎన్టీరామా రావు మాత్రం తనకేం పట్టనట్లు తనపని తాను చేసుకుంటున్నారు. వచ్చే సాధారణ

> ఇద్దరి కన్నూ అసెంబ్లీ పైనే; అభ్యర్థులూ తమ వారే వుండాలని ప్రయత్నం

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో ఎన్టీఆర్ తలమునకలై వున్నారు. అర్థబలం, అంగబలం వున్న అభ్యర్థుల కోసం ఎన్టీఆర్ గాలిస్తున్నారు. మరో వైపు అల్లుళ్లు కూడా తమ సొంత జాబితాల తయారీలో హడావుడిగా వున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎలాగూ అధికారంలోకి వచ్చి తీరుతుందన్న గట్టి నమ్మకం దేశం వర్గాల్లో పాతుక పోయి వుంది. దీపం వుండగానే ఇల్లు చక్కదిద్దు కోవాలన్న ఆశతో ఇద్దరల్లుళ్లు అభ్యర్థుల ఎంపికలోనే జాగ్రత్త పడాలని భావిస్తున్నారు. రేపు పార్టీ అధికారంలోకి వస్తే అధికార పగ్గాలను ఎన్టీఆర్ చేతిలో నుంచి లక్ష్మిపార్వతి చేజిక్కించుకునే ప్రమాదాన్ని అల్లుళ్లు పసిగట్టి నట్లుంది. అందుకే ఎన్నికల ముందే మామగారి పై ఒత్తిడి తెచ్చి తమ అభ్యర్థులకు టిక్కెట్లు ఇప్పించుకుంటే తమ గ్రూపులు నిలబడతాయని వారు భావిస్తున్నారు. ప్రస్తుతం లోక్‌సభ సభ్యుడిగా వున్న పెద్దల్లుడు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వర రావు ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలన్న నిర్ణయానికొచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా వున్న

ఎమ్మెల్యేలు జీతం త్యాగం చేయాలట!

తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు పార్టీ ఫండ్ కింద ముందుగా కొంత మొత్తం చెల్లించటంతో పాటు రేపు ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అయితే వచ్చే జీతంలో కొంత భాగాన్ని నెల నెలా పార్టీకి చెల్లించాలన్న నిబంధన పెట్టాలని ఎన్టీఆర్ యోచిస్తున్నారు. కేవలం జీతం మాత్రమే కాకుండా ఎమ్మెల్యేలకు లభించే బస్సు, రైలు పాసులు, ఇతర సౌకర్యాలు, రాయితీలు కూడా కొన్నింటిని పార్టీ కార్యాలయానికి త్యాగం చేయాలట. పార్టీ కార్యకర్తల కోసం వీటిని వినియోగించాలన్నది ఎన్టీఆర్ ఆలోచన. అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చే సమయంలో ప్రమాణ పత్రం పై సంతకం తీసుకున్నట్లుగానే జీతంలో కోత తదితర విషయాలకు సంబంధించి అండర్ టేకింగ్ తీసుకుంటారట.

చిన్నల్లుడు ఎన్. చంద్రబాబు నాయుడు తిరిగి అసెంబ్లీకి పోటీ చేయడం ఖాయం. ఒకవేళ ఇద్దరల్లుళ్లు గెలిస్తే ఒక ఒరలో ఇద్దరల్లుళ్లను భరించడం కష్టమైన పనే. అందుకే ఒక అల్లుడ్ని పార్లమెంటులో వుంచాలని ఎన్టీఆర్ అనుకుంటున్నారు. అయితే అందుకు ఇద్దరల్లుళ్లు సుముఖంగా లేరు. ప్రస్తుతం పెద్దల్లుడి ప్రభ జోరుగా వుంది. ఎన్టీఆర్ కూడా పెద్దల్లుడి పట్ల ఉదారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో పెద్దల్లుడి ఇంటి చుట్టూ తమ్ముళ్లు పెద్ద సంఖ్యలో మూగుతున్నారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్య పరిస్థితి అంతంత మాత్రంగా వుండటంతో ఆయన చురుకుగా లేరు. లక్ష్మిపార్వతితో ఇబ్బంది అయితే చాలను కుంటున్నారు. చంద్రబాబు వ్యవహార శైలి పట్ల ఆయన మద్దతు దారులు కూడా సంతృప్తికరంగా లేరు. చంద్రబాబు సొంత జిల్లాకు చెందిన గాలి ముద్దుకృష్ణమ నాయుడు ఇప్పుడు బాబును వదలి పెద్దల్లుడి పంచ చేరారు. చిన్నల్లుడికి పక్కలో బల్లెంలా ముద్దును తీర్చిదిద్దాలని వెంకటేశ్వర రావు ప్రయత్నిస్తున్నారు. ప్రతి జిల్లాలో కూడా చంద్రబాబుకు పోటీ వర్గాన్ని తయారు చేసి ఎదురు దెబ్బ తీసేందుకు వెంకటేశ్వర రావు పనిగట్టుకొని పథకాలు వేస్తున్నారు. ఎన్టీఆర్ మాత్రం అల్లుళ్ల కీచులాటలో

> పెద్దల్లుడి చుట్టూ తమ్ముళ్ల మూగుతున్నారు; చంద్రబాబు అత్తదయ చాలు అన్నట్లున్నాడు!

వేలు పెట్టకుండా కలెక్షన్, ఎలక్షన్ చూసుకుంటున్నాడు.

మహిళాసదస్సుతో మనసు విరిగి పోయింది!

జిల్లా తెలుగు దేశం పార్టీకి ప్రాణ వాయువుగా పనిచేస్తుందనుకున్న మహిళా సదస్సు పాయిజనస్ గ్యాస్‌గా మారి పోయింది. ఎన్ని కలలు కన్నారో ఆ సదస్సు విజయం పైన! కొందరు జిల్లా నాయకులకైతే ఏకంగా అధికారంలోకి వచ్చేసినట్లే వుండింది. ఎమ్మెల్యేలైపోయినట్లు, మంత్రులు కాబోతున్నట్లు వూహల్లో మునిగి తేలారు. అటువంటి వారి మాట తీరు, ప్రవర్తనా మారిపోయి వుండినాయి ఆ వారం పదిరోజులు. లానొకటి తలిస్తే, దైవమింకొకటి తలుస్తాడట.

అబ్బా" అనిపిస్తుందనుకున్న మహిళా సదస్సు "అబ్బే" అని పెదిమ విరిచింది. అయితే ఎన్టీఆర్ ఆగం చేసినట్లు జనం రాకుండా ఏమీ పోలేదు. జిల్లా స్థాయిలో ఆలోచిస్తే బాగానే వచ్చారు. కాని రాజమండ్రి, కర్నూలులతో పోల్చుకొని చిటపటలాడి వెళ్లారాయన. ఆ చిటపటలు తెలుగు దేశం పరువును పటపట లాడించేశాయి. తమ నెత్తిన తామే మట్టి చల్లు కున్నారు.

ఆశించినంత జనం రాలేదనే ఆగ్రహంతో, వచ్చిన జనం తన మాటలు వినకుండా వెళ్లి పోతున్నారన్న అవమానంతో ఎన్టీఆర్ ముక్తసరిగా మాట్లాడి స్టేజి దిగేయడం. లక్ష్మిపార్వతి అర్థం, పర్థం లేని పురాణ కాలక్షేపం చేయడం తెలుగు దేశం పార్టీని మరీ క్రుంగ దీశాయి. ఆమె ఏమి మట్లాడిందో ఆమెకైనా అర్థమైందో లేదో అనుమానం. క్లియోపాత్రను, ఎలిజబెత్‌టేలర్‌ను ఆదర్శంగా తీసుకొని ఆడ పడచులంతా పైకి ఎదగాలని అభి భాషించారు ఆమె. ఇంకా నయం-పామెల్లా బోర్డస్‌ను అనుసరించ మనలేదు. క్లియోపాత్రాను ఆదర్శంగా తీసుకోమంటే, పతిదేముళ్లను వదే వదే మార్చమనా అర్థం? పార్వతిదేవి గారికే తెలియాలి! ఇటువంటి చవకబారు ప్రసంగాలతో సదస్సుకు హుందా తనమే పోయింది. జనం తేలికగా చులకనగా భావించారు.

> ఆశించిన జనం రాకపోవడం ఒక ఆశాభంగమైతే, అన్నగారు చీవాట్లు పెట్టడం ఇంకా నీరసం తెప్పించింది! జిల్లా నాయకులందరూ ఇళ్లలో ముసుగులు తన్నేశారు!

ఈ పరిణామంతోనే నీరసం ఆవహించి వుండిన జిల్లా తెలుగు నేతలు, ఆ తర్వాత హైదరాబాదుకు పిల్చి అన్నగారు చీవాట్లు పెట్టడంతో మరీ చచ్చుబడి పోయారు. సమీక్షా సమావేశంలో ఎన్టీఆర్ అందర్నీ కలిపి తిట్టారు. చంద్రమోహన్‌రెడ్డి, రమేష్ రెడ్డిలకు మాత్రం అక్షింతలు తప్పాయి. నాయకుల వైఫల్యం వల్లే సదస్సు ఫెయిల్ అయిందని ఆయన భావించినట్లున్నారు. పనిలో పనిగా జిల్లాలోని ప్రతి ఒక్కరూ సర్వేపల్లి నెందుకు కోరుకుంటున్నారు. ఇంకే నియోజక వర్గాలు లేవా అని కూడా పరోక్షంగా డేగా నారసింహారెడ్డి గారి నుద్దేశిస్తూ- మందలించారట. కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమారరెడ్డి కూడా డేగాపై ఏదో ఫిర్యాదు చేసినట్లున్నారు.

అంత కష్టపడి, శ్రమతీసుకొని, ఉత్సాహంగా పనిచేస్తే మెప్పులేక పోతే పోయింది. తిట్లు తినాల్సి రావడంతో పలువురు నాయకుల మనసు విరిగి పోయింది. స్టేజి మీదకు పిలవకుండా, గుర్తింపన్నదే ఇవ్వకుండా అవమానించడమే కాక, ఇట్లా తాము చేయని తప్పులకు తమను ఎత్తిపొడవడం అన్యాయమని వాపోతున్నారు వారు. తమ బాధ అన్నతో నేరుగా చెప్పుకోలేక, బయట మాట్లాడితే, చిలవలు పలవలు కల్పించి అన్నగారికి ఏమి చేర వేస్తారోనన్న భయంతో నేతలందరూ ఇళ్లలో ముసుగులు తన్ని, మూగవేదన అనుభ విస్తున్నారు.

సదస్సు జరిగి రెండు వారాలు దాటినా, ఇప్పటివరకు ఒక్క నాయకుడు వీధిలోకి వస్తే ఒట్టు. ఒక ప్రకటన లేదు, ఒక సభ లేదు, ఒక కార్యక్రమం లేదు. కనీసం సదస్సు కోసం రోడ్లు పాడుచేసి, ట్రాఫిక్‌కు అడ్డంగా కట్టిన చవక కర్రలు తీసివేసిన వారూ లేరు. పది రోజులు చూసి, పట్టించుకునే వారెవ్వరూ కన్పించక, ట్రాఫిక్ సమస్య మితిమీరు తుండడంతో పోలీసులే వాటిని విరిచి పారేశారు. దారిన పోయేవారు దొరికినంత వరకు ఎత్తుక పోయారు. పోలీసులు మాత్రం ఏమి చేస్తారు? మొన్నొక రోజు పొగతోట కెవిఆర్ పెట్రోల్ బంక్ ఎదురుగా కట్టి వుండిన చవక కర్రలను ఏ లారీయో గుద్దు కున్నది. అవి విరిగి రోడ్డుకి వ్రేలాడుతుండినాయి. ఒక మార్వాడీ పిల్లవాడు, దాన్ని చూచుకోక, మోటార్ సైకిల్‌లో స్పీడుగా వెళ్తూ, విరిగిన చవక కర్ర తగిలి, అమాంతం సినిమాల్లో వలె గాలిలోకి ఎగిరి వంద గజాల అవతల పడ్డాడు. అదృష్టం బాగుండి ప్రాణం పోలేదు; ఆస్పత్రిలో చేరి బ్రతికాడు. అటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిసినా, తాము కట్టిన స్వాగత తోరణాలు తొలగించడానికి ఒక్క తెలుగు నాయకుడూ ముందుకు రాలేదంటేనే వారిలో ఎంతటి నిరుత్సాహం ఆలముకొని వుందో అర్థం చేసుకోవచ్చు.

ఇంతకీ, ఈ సదస్సు వైఫల్యం నాయకుల చేతకాని తనం వల్లనా లేక ప్రజలలో తెలుగు దేశం పట్ల ఇంకా విముఖత పోనందు వల్లనా? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం అంత సులువేమీ కాదు.



జనవరి 1 తేదీ జనార్ధన రెడ్డి చేత కేక్ కట్ చేయిస్తున్న నెల్లూరు యువకాంగ్రెస్ జంట దేవకుమార్‌రెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డి

శివసేన దుర్మార్గం

మరాఠ్వాడా విశ్వవిద్యాలయం పేరు మార్పు విషయంలో జరుగుతున్న దళిత జాతి ప్రతిష్ఠకే భంగకరంగా పరిణమిస్తున్నది. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ పరిసర ప్రాంతాలను మరాఠ్వాడా అని పిలుస్తారు. మహారాష్ట్రీయుల సంస్కృతికి, ప్రతిష్ఠకు, ఘన తరమైన చరిత్రకు పట్టుకొమ్మ వంటి ప్రాంతమిది. ఔరంగాబాద్‌లోని విశ్వ విద్యాలయం పేరు కూడా మరాఠ్వాడా విశ్వవిద్యాలయం. భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ ప్రాంతీయుడే. ఆయన జీవిత కాలంలో మరాఠ్వాడా మొత్తం విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేశారు. ఎన్నో స్కూళ్లు, కాలేజీలు, ఇతర విద్యాసంస్థల స్థాపనలో ఆయన ప్రమేయం వుంది. ముఖ్యంగా దళితులను విద్యావంతులను చేయడానికి ఆయన తన యావచ్ఛక్తినీ వినియోగించారు. తమ మేలు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆ మహానుభావుడి స్మృత్యంకంగా మరాఠ్వాడా విశ్వ విద్యాలయానికి ఆయన పేరు పెట్టాలని స్థానిక దళితులు చాలా కాలం నుంచి కోరుతున్నారు.

అంబేద్కర్ సేవలకు గుర్తుగా, గౌరవ సూచకంగా దేశంలో ఎన్నో చోట్ల ఆయన పేరుతో అసంఖ్యాకమైన సంస్థలు ఏర్పడ్డాయి. గాంధీ విగ్రహాలతో సమానంగా అంబేద్కర్ విగ్రహాలు పూరూవాడ వెలుస్తున్నాయి. మన రాష్ట్రంలోనూ అంబేద్కర్ పేరుతో ఒక సార్వత్రిక విశ్వవిద్యాలయం వుంది. అటువంటప్పుడు ఆయన స్వస్థానంలోని విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టమని అడగడంలో కాని, పెట్టడంలోకాని అనౌచిత్యం ఏమీ లేదు. దేశం కోసం శ్రమించిన ఒక మహానుభావుడికి అది గౌరవ పురస్కారంగా వుంటుంది కూడా!

అయితే దుర దృష్టవశాత్తు అంబేద్కర్ జాతీయ నాయకుడిగా కాకుండా, దళిత నేతగా గుర్తింపబడుతున్నారు. దళితుల నుంచి ఈ కోరిక తలెత్తడంతో దీనికి కులం రంగు అంటుకున్నది. మహారాష్ట్రలో రాజకీయంగా బలపడడానికి అడ్డదార్లు వెతుకు తున్న శివసేన ఈ అంశాన్ని వివాదాస్పదం చేసి అగ్రవర్ణాల అభిమానం చూరగొనడానికి కుటిల ప్రయత్నం చేస్తున్నది.

1974 లో తొలిసారిగా పేరు మార్పు డిమాండ్ వచ్చినప్పుడే అగ్రవర్ణాల వారు వ్యతిరేకించారు. దాని పై పెద్ద ప్రతిఘటనోద్యమం నడిపారు. ఆ ఆందోళన ఆనాటి వసంత దాదా పాటిల్ ప్రభుత్వాన్నే గడగడ వణికించింది; దాని పతనానికి దారి తీసింది. తర్వాత అధికారంలోకి వచ్చిన శరద్‌పవార్ అంబేద్కర్ పేరు మార్పుకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేయించారు. కాని రాను రాను ఆందోళన ఉధృతమై, రాష్ట్రంలో కుల సంఘర్షణకు దారి తీసే పరిస్థితికి విషమించడంతో పదిహేనేళ్ల పాటు దాన్ని ప్రక్కన పడేశారు. ఇన్ని సంవత్సరాలూ దాని పై చర్చలు, వాదోపవాదాలు జరిగాయి. చివరకు శరద్‌పవార్ సాహసించి ఒక ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా పాత పేరు చెడిపోకుండా, అంబేద్కర్ పేరును దానికి అనుబంధం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

ఈ నిర్ణయం శివసేనకు శిఖమెత్తించింది. వారు మరాఠ్వాడా ప్రాంతంలో చెప్పనలవి కాని విధ్వంసం సృష్టిస్తున్నారు. గృహదహనాలు, ఆత్మాహుతులు, లూటీలు, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, బస్సులు తగులబెట్టడం వంటి దుశ్చర్యల ద్వారా అరాచకం సృష్టిస్తున్నారు. బొంబాయి మతకలహాలలో అమాయక ముస్లింలను ఊచకోత కోసిన ఈ నరరూప రాక్షసుల రక్తదాహం ఇప్పుడు దళితుల కవోష్ణ రుధిర పానానికి దారితీస్తున్నది.

జమీన్‌రైతు

ఆనాడే ఆ రాక్షసుల పట్ల నిర్దయగా ప్రవర్తించి, కఠిన శిక్షలకు గురి చేసి వుంటే, వారు తమ కోరలు చాచడానికి సాహసించి వుండేవారు కాదు. ఒక విశ్వవిద్యాలయానికి పేరు మార్చినంత మాత్రాన అగ్రవర్ణాలకు జరిగే అపకారం ఏముంది? వారి అభిజాత్యానికి ఏర్పడే లోపం ఏముంది? రాజకీయ పరమైన దురాకాంక్షలతో, అగ్రవర్ణ దురహంకారంతో దుర్మార్గాలకు పాల్పడడం తప్ప, ఇంత రభస చేయవలసిన సంగతా ఇది? అగ్రవర్ణాలు దౌర్జన్య పూరితంగా ప్రవర్తించే కొద్దీ, ఈ విషయం దళిత వర్గాల ఆత్మాభిమానానికి సూచికగా పరిణమిస్తున్నది. వారూ తాడో, పేడో తేల్చుకొనడానికి సమాయత్త మౌతున్నారు. సామాజిక విప్లవం కోసం బ్రతికినంత కాలం పలవరించిన ఒక మహానాయకుడి పేరు మీద సామాజిక విధ్వంసం జరిగి పోతున్నది. కులాల పేరుతో సమాజం రెండుగా చీలి పోతున్నది. దురదృష్ట కరము, గర్హనీయమైన పరిణామం ఇది.

అంబేద్కర్ పేరు పెట్టడానికి సాహసించి నిర్ణయం తీసుకున్న శరద్ పవార్ ప్రభుత్వం, దాన్ని రాజకీయంగా, కుల సంఘర్షణగా మార్చజూస్తున్న దుర్మార్గుల చర్యలనూ కఠినంగా అణచి వేయాలి! స్వల్ప విషయాలను రాజేసి, మండించి, నిప్పు ఎగద్రోసి దావానలం వలె పెంచజూస్తున్న ముష్కరులను తిరిగి లేవకుండా అణగద్రొక్కాలి!

ఫోటో కార్డులుంటేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది!

రాబోయే ఎన్నికల్లో ఓటర్లకు ఫోటోలతో కూడిన గుర్తింపు కార్డులు ఇవ్వాలన్న ఎన్నికల కమీషనర్ శేషన్ ప్రతిపాదనకు ప్రజాస్వామ్య ప్రియులంతా మద్దతివ్వాలి. ఈ చర్యవల్ల ప్రజాస్వామ్యం ముసుగులో జరిగే ధన, రౌడీ రాజకీయాలకు చరమగీతం పాడవచ్చు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కోవచ్చు. కాని ఈ ప్రతిపాదన రాజకీయ పార్టీల గుండెల్లో గుబులు పుట్టించింది. ప్రజాస్వామ్య ప్రియులని చెప్పుకొనే కమ్యూనిస్టులే ముందుగా ఆగిత్రం చేస్తున్నారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక సమస్య ప్రతిబంధకం కానే కాదు. కోట్లాది రూపాయలు ఆర్జించే సినీ పరిశ్రమకు సబ్సిడీలని, ప్రభుత్వం మంత్రులకు, ...కారుల ఆడంబరాలకు కోట్లు ఖర్చు పెట్టడం చూస్తూనే వున్నాం. ఒక మంచి పనికి చేయూత నివ్వక పోవడం వల్ల వీరికి ప్రజాస్వామ్యం వున్న అపరిమిత దొంగ ప్రేమ వద్దన్నా వ్యక్తమౌతున్నది.

-ఒక గ్రామీణుడు

కాంగ్రెస్‌ను తిట్టేందుకేనా సదస్సు?

తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహిళా సదస్సు మహిళలను ఆకట్టు కొనక పోవడం విచారించ దగిన విషయం. ఎక్కడైనా సదస్సు అంటే ముందు రాష్ట్ర మహిళా కార్యవర్గం సమావేశం, తీర్మానాలు, ఆమోదాలు తరువాత బహిరంగ సభ పెట్టడం సహజం. కాని ఈ పద్ధతులు వేటినీ అన్నగారు పాటించలేదు. ఒకేసారి బహిరంగ సభలో ప్రసంగించిన మహిళా నాయకురాళ్లంతా మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలు వాటి పరిష్కార మార్గాల గూర్చి మర్చిపోయిఅన్న గారిని పొగడడం, కాంగ్రెస్‌ను తిట్టడం వరకే

జనవాణి

సరిపెట్టుకొన్నారు. రేణుకా చౌదరి అతి ప్రసంగం, లక్ష్మీపార్వతి ఆధ్యాత్మిక బోధన, వాడి తగ్గిన ఎన్టీఆర్ మాటలు తోడై వున్న కాస్త జనం లేచి పోయారు. పార్టీ అగ్రనాయకులు ఇటువంటి తప్పు సరిదిద్దుకోక పోతే మిగతా సదస్సులన్నీ ఇంతే.

కోడూరు -వల్లూరు శ్యామల

సాయిబాబాతో ఒంటరి పోరాటం

పుట్టపర్తి సాయిబాబాతో ఒంటరి పోరాటం చేస్తున్న జమీన్‌రైతును చూచి జిల్లావాడిగా గర్వపడుతున్నాను. ఎట్లా పోయ్యారో నిరీశ్వర వాదులు, హేతువాదులు, నిజాన్ని నిరూపించుతామన్న విప్లవాత్మక భావాలు గలవారు. పత్రిక పై లేఖాస్త్రాలు ప్రయోగించే వారు ముందుగా శ్రీ యల్లంరాజు శ్రీనివాస రావు రచించిన భాగవత సామ్రాజ్యం, రామాయణ రమణీయం, మహాభారత వైభవం గ్రంథాలు చదివి అర్థం చేసుకొని జాబులు వ్రాయమని మనవి. నా దృష్టిలో జాదుగర్ పి.సి. సర్కార్‌కు సాయిబాబాకు తేడా లేదు. మహానుభావుడు జీసెస్ క్రీస్తు సేవించ తరించమని చెప్పబట్టే కదా క్రిస్టియన్ మిషనరీలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు వెలిసి సేవ చేస్తున్నాయి. దయగల తల్లిమదర్ థెరిస్సా ఎక్కడ నుండో వచ్చి ప్రజాసేవ చేస్తూ జన్మ ధన్యం చేసుకొన్నారు. ఆమె ఏనాడూ తాను దేవతనని చెప్పుకోలేదే? ఆమె దేవత కానప్పుడు ఈయన చేసే ట్రిక్ మాలిష్ సేవకు బాబా దేవుడెలా అవుతారండీ?

గూడూరు -ఆవుల కొండయ్య

సణుగుడు హైలెట్

ఇటీవల జమీన్‌రైతు పత్రిక

కొరవ 10 పేజీలో

50 ఏళ్ళ క్రితం ఈ వారం

21.1.1944

పేజీలు 6, వెల 0-1-6

శ్రీ రమణాశ్రమంలో రమణ మహర్షి జయంతి

10.1.44 తేది తిరువన్నామలైలో శ్రీ రమణాశ్రమము నందు "భగవాన్" శ్రీ రమణమహర్షుల వారి జయంతి మహా వైభవముగ జరిగినది. 'భగవానులు' గారి పూర్వాశ్రమం ఆ దినం దేశంలోని - కాదు ప్రపంచంలోని వివిధ ప్రాంతముల నుండి భగవద్భక్తులు నానా జాతుల వారందరూ విచ్చేశారు. సుమారు 5 వేల మందికి తుష్టిగా అన్నదానం జరిగింది.

ఒక ముఖ్య విశేషం: 'లోకం లోని సకల చరాచర ములన్నిటికి సర్వేశ్వరు డొకడే'ను మాట శ్రీ రమణ భగవానులు గారి ఆశ్రమ మందు సాక్షాత్తు కనుపించింది. పూజా - సేవా సమయంలో మాట అటుండ నిండు. భోజన సమయంలో:

జమీన్‌రైతు

రాడి సాహెబు ప్రక్కన టోడి అమ్మవారు- ఆయను ప్రక్కన మంగలి రామయ్య - ఆయన పక్క ఇంగ్లీషు జోసఫ్ - ఆయన ప్రక్కన మళయాళ యువతి ఆమె ప్రక్కన అమెరికన్ స్త్రీ - ఆమె ప్రక్కన వామాలాచారి - ఆయన ప్రక్కన పార్సీలేడి - ఇక నేచెప్పలేను! మీరే వూహించుకోండి. వీరందరికి వడ్డెన వైష్ణవ అమ్మవారు, మాదిగ గురవయ్య, శూద్ర సిద్దయ్య వగైరాలు. నేను, ఇంకొకరు, తన-మన, ఇలాంటి తారతమ్యాలు ఆ యాశ్రమమందు మచ్చుక గూడ లేవు. ప్రతివారికి ప్రతిజీవియందు సానుభూతి, ఆ యాశ్రమమందుండు ప్రతి జీవి పరిశుభ్రంగా వున్నది. 'భగవానులు' రమణ మహర్షి గారు అందరిని సంస్కరించు చున్నారు.

మహర్షి గారు వయసు మీరినను ఆరోగ్యంగున్నారు. దర్శన మందఱకు లభ్యము.

- మా. వి.

గ్రామసీమలు

పొట్లపూడి గ్రామం

15 తేది రాత్రి యువకులు సమావేశమై 25 సం. నాడు నిద్రబో యిన శ్రీ సుజన రంజనీ సమాజమును తిరుగా పునరుద్ధరించిరి. దీనికి కాటంరెడ్డి వేణుగోపాలు రెడ్డి గారు అధ్యక్షులుగను, పుచ్చులపల్లి రామిరెడ్డి గారు కార్యదర్శిగను ఎన్నుకొనిరి. గ్రామాభ్యుదయ మునకు అవసరమగు అన్ని విషయములలోను యీ సమాజము పనిచేయును. దీనికి అనుబంధముగా పుస్తక భాండాగారమును స్థాపించుటకును, తీర్మానించిరి. భవన నిర్మాణ కృషి గూడా జరుగుతున్నది. వెనుకటి గ్రామ సముదాయపు విల్వ డబ్బును గూడ యీ సమాజమునకు యివ్వ గ్రామ పెద్దలు అనుమతించిరి. తక్కిన విషయము లాలోచించుటకు 23 తేది రాత్రి కమిటీ సభ్యులు తిరుగా సమావేశ మగుదురు.

- ఒ.వి.

కొరవ 10 పేజీలో

దాడుల భయంతో మద్రాసు వదలి పారిపోతుండిన బ్రిటీషు దొరలకు నెల్లూరీయులే ధైర్యం చెప్పి నిల్చారు!

గత సంచిక తరువాయి

శ్రీ చెన్నకేశవాలయంలో వంశపారంపర్యంగా వుండిన ధర్మకర్తలు అయ్యర్ ఆధ్వర్యంలో స్వామి వారి సేవలకుగాను ఎనిటిని

మద్రాసుకు ధాన్యం, గుడ్డలు, జొన్నలు నెల్లూరు రెడ్లే పంపించేవారు, ఇంగ్లీషు దొరలు వారిని మోసం చేసే వారు; చాలా మంది నెల్లూరీయులు ముస్లింలుగా మారిపోయారు!

మాన్యాలను, మాన్యాలను చేరి తిమ్మన్న సమర్పించారు. అయితే ఈ దేవాలయం 1748 - 1752 సం.లలో సంభవించిన ఫ్రెంచి దాడులలో బాగా దెబ్బతినగా, తిమ్మన్నగారి వారసులు వెంటనే ఆదేవాలయాన్ని ప్రస్తుతపు పూల బజారు వద్ద పునర్నిర్మించారు.

చెన్నపురి నగరపాలిక (Municipality) 1687 - 1688 లో తొలిసారిగా ఏర్పడినప్పటికి పెద్దనాయకుని పేట, ముత్యాల పేట, మైలాపూరు, ఎగుమూరు, పురుషవాకములలో సుప్రసిద్ధమైన శైవాలయాలుండేవి. అనాటి స్థానికులలో తెలుగు వారెందరు ? అరవ వారెందరు అని తెలుప గల గణాంకాలు లేవు. అయితే రాజకీయాలు, వ్యాపార వాణిజ్యాలు, భూస్వామ్యము మొదలైన ప్రధాన వృత్తులన్నిటిలోనూ తెలుగు వారిదే ఆధిక్యత. సమకాలికులైన కవులు, గాయకులు, నృత్యకారులందరూ దాదాపు తెలుగు వారే. అప్పుడు ఉషా పరిణయాన్ని తెలుగులో రచించిన అంకభూపాలుడు 1600 - 1646 మధ్యకాలంలో చెన్నపురి - రాయ వేలూరు పరిసరాల్లో నుండినట్లు తెలుస్తుంది. ఆ ప్రాంతీయ పాలకుడైన దామర్ల పెదవెంకటాద్రి కితడు సన్నిహితుడు కావడమిందుకు ఒక కారణం. వెలుగోటి వంశీయులీ కాలంలో శ్రీకాళహస్తిలో స్థిర నివాసమేర్పరచుకొని యున్నట్లు విదితంగా తెలుస్తుంది.

* * * !

నెల్లూరు తీరం నుంచి ఆంగ్లేయ స్థావరం దక్షిణంగా తరలి పోయినప్పటికీ నెల్లూరు సీమ చేరువలోనే చెన్నపురి వెలయడం వల్ల చేజారిన అదృష్టంలో కొంత భాగం నెల్లూరీయులకు తిరిగి దక్కింది. అప్పటి ఆంగ్లేయుల తోటి స్థానిక భారతీయులుగా చెన్నపురి స్థాపనలో పాలుపంచుకొన్న ఘనత దుగరాజపట్నం నుంచి వెళ్ళిన

చెన్నపురిలో నెల్లూరీయుత

ప్రొఫెసర్ అచ్చిరెడ్డి, ఎం.ఎ.పి.హెచ్.డి.

నెల్లూరీయులదే. ఇందుకు సంబంధించి ఎన్.ఎస్. రామస్వామి వ్రాసిన మద్రాసు నగర స్థాపన (Founding of Madras) లో వివరాలున్నాయి. దాదాపు 17 వ శతాబ్ది మధ్య వరకు విరాజిల్లిన విజయనగర పాలనా వ్యవస్థ లోను, ఆ తర్వాత సాగిన [illegible] నవాబు - జమీందార్ల ఆస్థానిక దళాలలోను నెల్లూరీయులు బహుళ సంఖ్యలో వుండడం వల్ల అప్పటికే చెన్నపురి పరిసరాలలో నెల్లూరీయులు స్థానికులుగా పరిగణింప బడ్డారు. 1640 వ సం. తర్వాత కూడా అధిక సంఖ్యలో కోమటి శెట్టి బలిజ వారు, యాదవులు, [illegible] తరితరులు పాలనా వ్యాపార వ్యవహారాల నిమిత్తం చెన్నపురికి తరలి వెళ్లారు. కొందరు వ్యవసాయ దారులు ఎగ్మూరు చెరువు (Spur Tank), మాంబళం, సేతుపు పట్టు చెరువు, ఉత్తరపుపేరు (కొత్రస కాలువ) , అడయారు పరిసరాలలో భూములు కొని వ్యవసాయ, వ్యాపారాలు నడుపు చుండే వారు. 1746 సం.లో చెన్న నగరాన్ని ఫ్రెంచి వారు ఆక్రమించడంతో కొందరు నెల్లూరీయులు తమ పూర్వ గ్రామాలకు తిరిగి వచ్చారు. కాని వీరందరూ [illegible] తర్వాత మళ్ళీ చెన్నపురికి వెళ్లారు. చెన్నపురి నల్లపట్నంలో నివశిస్తుండిన చాలా మంది కోమట్లు, రెడ్లు, నాయుళ్ళు 1746 కు పూర్వమే ఇక్కడ స్థిరపడినట్లు అప్పటి తూర్పిండియా కంపెనీ రికార్డులలోని గెంట్లు (తెలుగు) అనే తెలుగు వ్యాపారుల పేర్లు, వ్యాపార ప్రాంతాలను బట్టి తెలుస్తూంది. మహద్వ్యాపారి తంబుశెట్టి 18 వ శతాబ్ది వాడే కాని, ఏ ప్రాంతీయుడో ఖచ్చితంగా తెలియదు. అట్లనే కొందరు నెల్లూరీయులు మతాంతీకరణ చెంది మహమ్మదీయులై మద్రాసులోనే స్థిరపడ్డారు. వీరిలో చాలా మంది సైన్యంలోనూ, పాలక పదవులలోనూ కీలక పాత్ర వహించారు.

నెల్లూరు వైశ్యులు రెడ్లు, బ్రాహ్మణులు అంగ్లేయ కంపెనీలో, సైన్యంలో కీలక పాత్ర వహించారు; మద్రాసు స్థాపనలో దుగరాజ పట్నం పాత్ర ఎంతో వుంది!

నెల్లూరు ప్రాంతాల నుంచి వెళ్ళిన వైశ్యులు, రెడ్లు, బ్రాహ్మణులు, నాయుళ్ళు చాలా మంది చెన్నపురి, పాండిచ్చేరి ప్రాంతాలలో వర్తక వాణిజ్యాలు చేయడమే కాకుండా రాజకీయ పాలనా పదవులను అలంకరించి వుండినట్లు క్రీ.శ. 1730 - 1761 మధ్య కాలంలో [illegible]

కొరవ 6 పేజీలో

ఎయిడ్స్ రోగుల పట్ల ఏహ్యాభావం వద్దు!

ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను [illegible] రోజుల్లో కుష్టు వ్యాధి సోకిన వారిని చూసినట్లు చూస్తూ సమాజం నుంచి వెలి వేయడం సమంజసం కాదని, వారిని మామూలు రోగగ్రస్తులుగా చూడమని రాష్ట్ర ప్రభుత్వ ఎయిడ్స్ నియంత్రణ ప్రాజెక్ట్ డైరక్టర్ సి.హెచ్. పార్వతీశం చెప్పారు. 'ఎయిడ్స్ వ్యాధి నివారణ - తీసుకొన వలసిన జాగ్రత్తలు' అనే అంశం పై సుమా హెల్త మెడికల్ టెక్నాలజీ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ సొసైటీ "19 తేది ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన వర్క్‌షాపును ఆయన ప్రారంభించి ప్రసంగించారు. దేశంలో 45 శాతం మందికి ఎయిడ్స్ రోగ [illegible] ప్రజలు అప్రమత్తంగా [illegible]. ఎయిడ్స్ వైరస్ మానవుని రోగ నిరోధక వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది. ఎయిడ్స్ సోకితే మరణమే శరణ్యమని ప్రచారం వుంది; ఆ వ్యాధికి కూడా మందు కనుగొనే రోజు ఎంతెంతో దూరంలో లేదని [illegible] వేశ్యల వల్ల, విశృంఖల రతివల్ల ఎయిడ్స్ వ్యాప్తి చెందుతుందని, [illegible] ఇంజక్షన్ సిరంజ్‌ల వల్ల, మాదక ద్రవ్యాలు వాడే వారికి [illegible] వాడడం వల్ల [illegible] వ్యాప్తి చెందుతుందని [illegible] రక్త మార్పిడి వల్ల వ్యాధి వ్యాపిస్తున్నందున ఎవరి కుటుంబంలోని వారికి వారే రక్తం ఇచ్చుకోవాలి; ఒక వేళ ఆ గ్రూప్ లభ్యం కాకపోతే స్వచ్ఛంధ రక్త దాతల వద్ద సేకరించాలే తప్ప కొని వాడకూడదని సలహా ఇచ్చారు. ప్రతి రక్త మార్పిడిముందూ డాక్టర్లు ప్రాథమిక ఎయిడ్స్ టెస్టు నిర్వహించి

నెల్లూరుసంగతులు

మాత్రమే రక్తం ఎక్కించాలని డాక్టర్లను కోరారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని ముద్దుల వల్ల, వాడిన దుస్తుల, వల్ల, నోటి నుండి వదలిన గాలి వల్ల రాదని స్పష్ట పరిచారు.

వర్క్‌షాపులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె.సి. నారాయణ అధ్యక్షత వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టరు ఎవి సుబ్రహ్మణ్యం, కోరా ఇన్‌స్టిట్యూట్ డైరక్టర్ డా. ఎస్.సి. నరసింహులు, ఐఎమ్ఎ కార్యదర్శి డాక్టర్ జయచంద్ర ప్రసంగించారు. వర్క్‌షాపుకు 300 మందికి పైగా నర్సింగ్ స్కూళ్ళ విద్యార్థినులు, సాంఘిక సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి జాగ్రత్తల పై ఫిల్మ్ షో జరిగింది.

చక్కెర ఫ్యాక్టరీ వివరణ

గతవారం మేము చక్కెర ఫ్యాక్టరీ పై వ్రాసిన వార్త పై ఛైర్మన్ శ్రీ సామంతు సుబ్బారెడ్డి వివరణ రాసి పంపారు. ఫ్యాక్టరీని లాభాల బాటలో నడపడమే కాకుండా రైతుల కష్ట సుఖాలు, పర్యావరణ పరిశుభ్రత కోసం పాటుపడుతున్నాం. దానిలో భాగంగానే ఇంతకు ముందు దుర్వాసన వెదజల్లే మొలాసిస్ వాసన లేకుండా చేశాము. ఇప్పుడు విమర్శలకు గురౌతున్న బూడిద నివారణ కోసం నాలుగు నెలల క్రితమే టెండర్లు పిలిచి పని అప్పగించినా ఆ కాంట్రాక్టర్ చేయలేదు. అందువల్ల ఆ పని వేరొకరికి బదలాయించమని తిరిగి ప్రభుత్వాన్ని కోరాము అని వివరించారాయన. హైదరాబాదులోని షుగర్స్ డైరక్టర్ గారికి దయకలిగినంత వరకు నెల్లూరీయులకు బూడిద బాధ తప్పదని [illegible]ాంశమన్నమాట.

రోటరీ ఐ ఫౌండేషన్ సేవలు

రెండేళ్ళ క్రితం ఏర్పడిన రోటరీ ఐ ఫౌండేషన్ చాలా చురుకుగా పని చేస్తున్నది. ఫౌండేషన్ ఏర్పాటైన ఇప్పటి వరకు కళ్ల డాక్టర్లు బి

కొరవ 6 పేజీలో

సణుగుడు

* ఈ పసిబిడ్డల బ్రతుకులిట్లా మట్టిపాలు కావలసిందేనా?

* గ్రీటింగ్స్ ఏ థ్యాంక్స్

ఏ పత్రిక తెరచినా ఆర్థిక సంస్కరణలు, అభివృద్ధి గురించిన వార్తలే; రేడియో త్రిప్పితే ఇండియా అమెరికాను మించి పోబోతున్నట్లు ఒకటే పూదర; టివి చూడ బోయినా మన్మోహన్ మాయా జాలంతో మన మంతా మయ సభలో వున్నట్లు ఫీలింగ్! ఈ అరచేతి వైకుంఠాల తన్మయత్వం మాని ఒక్కసారి కళ్లు తెరిచి, ఎదురుగా కన్పించే ప్రపంచాన్ని చూస్తే మన మెంతటి వికృత సమాజంలో బ్రతుకు ఈడుస్తున్నామో అర్థమౌతుంది. దారి ప్రక్కన, చెట్ల క్రింద, కాఫీ హోటల్ చూరుల క్రింద, రైల్వే ఫ్లాట్ ఫారం చివరి అంచుల్లో, మురుగు కాల్వల గట్లపైన, పాడు బడిన పార్కు బెంచీల మాటున, ఎండిపోయిన తూముల గొట్టాలలో, తినను తిండి లేక, కట్టను బట్ట చాలక, చింపిరి జుట్టుకు బొట్టు నూనె చిక్కక, ఈ లోకం తమ కిచ్చిన ఒకే ఒక బహుమానం ఆకలి అన్నట్లు వెంటికి అంటుక పోయిన డొక్కలతో, వంటి -నిండా జబ్బులతో, నడవనూ ఓపిక లేక, చలి ఎండ వానల కన్నిటికి ఆకాశమే కప్పుగా సొమ్మసిల్లి పడివుండే పసి బిడ్డలను చూసే కళ్లుంటే, అర్థం చేసుకునే హృదయమే వుంటే మన కలలన్నీ కన్నుల నించి రాలే కన్నీటి బిందువులలో తడిసి నిరైపోతాయి.

ఏడాదికి లక్షా చిల్లర కోట్లు అభివృద్ధి కోసం ఖర్చు పెడుతున్నాం మనం; హర్షద్ మెహతాలు, రోజే మస్త్రానలకు, వేల కోట్లు దోచి పెడుతున్నాం; ఆర్థిక సంస్కరణల పేరిట టాటాలు, బిర్లాలు, కంపెనీలకు కోట్లకు కోట్లు రాయితీల రూపంలో [illegible]చేస్తున్నాం; ప్రణాళికలు

డోలేంద్ర

రచిస్తున్నాము; ప్రత్యే యంత్రాంగాన్ని ఐరావతం వలె మేపుతున్నాం; ఐదేళ్ల కొక సారి నాయకులను గద్దెనెక్కిస్తున్నాము; ఐదేళ్లు తిరిగే సరికల్లా వారు వినాయకుల వలె మన సొత్తుతో బొజ్జలు పెంచుకొని, మిద్దెలు మేడలు కడుతుంటే సహిస్తున్నాం; రోజులు దొర్లిపోతున్నాయి. దశాబ్దాలు గిర్రున తిరిగి పోతున్నాయి. తరాలు మారిపోతున్నాయి; కాని అభాగ్యులు, అనాథలైన పేద పిల్లల పరిస్థితి అక్కడే వుంది. ఏ ప్రభుత్వమూ వారి దరిద్రం తీర్చడం లేదు. ఏ పథకమూ వారి హీన స్థితిని మార్చడం లేదు; [illegible]

కొరవ 5 పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విదూషకుడు


శేషమ్మ చావు - అరెస్టులు

ఇరుగు పొరుగు వారి వేధింపులు, అవమానాలు, దౌర్జన్యాలు, పోలీసుల అవహేళనలతో మనసు విరిగి పోయి ఆత్మహత్యకు పాల్పడిన పాలకైరి సమీప గృహిణి శ్రీమతి అబ్బిరెడ్డి శేషమ్మ కేసులో పోలీసులు ప్రధాన నిందితులైన షాజహాన్‌ను అరెస్టు చేసి రిమాండుకు పంపారు. నాజాన్, ముంతాజ్ పరారీలో వున్నారు. ఇంటి యజమాని శ్రీమతి పద్మావతమ్మను బెయిల్ పై విడుదల చేశారు. రూరల్ పోలీస్ సబిన్స్‌పెక్టర్ శ్రీ జయరామ సుబ్బారెడ్డి పై మాత్రం కేసు పెట్టలేదు.

ఈ కేసు విషయంలో ఎస్పి గారు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని విచారిస్తున్నట్లుంది. ఆయన కొంచెం కఠినంగా వ్యవహరిస్తే అన్యాయంగా చావుకు గురైన శేషమ్మ ఆత్మశాంతిస్తుంది.

నెల్లూరు డాక్టరుకు డయాబటిస్ పదవి

ఆంధ్రప్రదేశ్ డయాబటిస్ ఫెడరేషన్ అధ్యక్షుడుగా నెల్లూరీయుడు డాక్టర్ ఎస్. సత్యనారాయణ మూర్తి ఎన్నికయ్యారు. 16 తేది, విశాఖ పట్నంలో ప్రమాణ స్వీకారం చేశారు.



ఏడాది వ్యవధి వుండే పదవి ఇది. ఒక నెల్లూరీయుడు ఈ సంస్థకు అధ్యక్షుడు కావడం ఇదే ప్రథమం. రేపు అక్టోబరులో నెల్లూరులో డయాబటిస్ శాస్త్రవేత్తల సాంకేతిక సదస్సు జరపాలని నిర్ణయించారు డాక్టర్ సత్యనారాయణ మూర్తి. కాంగ్రాచ్యులేషన్స్.

నెల్లూరులో విమానం టికెట్లు

నెల్లూరులోనే విమానం టికెట్లు జారీ చేసే కౌంటర్‌ను శ్రీ సాయి ఇంటర్నేషనల్ ట్రావెల్స్ సంస్థ ప్రారంభించింది. ఈస్టువెస్టు ఎయిర్ లైన్స్, జెట్ ఎయిర్ వేస్ విమానాలు రెండింటికి సంబంధించి దేశంలో ఏ ప్రాంతానికి వెళ్ల దల్చినా అప్పటి కప్పుడు టికెట్ ఇచ్చే ఏర్పాటు వుంటుంది. అడ్వాన్స్‌డ్ రిజర్వేషన్లు చేస్తారు.

మాజీ రోటరీ గవర్నర్ శ్రీ జె.వి. రెడ్డి 19 తేది ఉదయం ఎసి సెంటర్‌లోని రంగసాయి కాంప్లెక్స్‌లో టికెట్ కౌంటర్ ప్రారంభించారు. ట్రావెల్స్ యజమాని, ఆ రంగంలో మంచి అనుభవం, విదేశాలలోనూ పని చేసిన పరిజ్ఞానం కల్గిన యువకుడు శ్రీ పత్రి నరసింహులు, విజయోస్తు!

కంచి స్వామికి శ్రద్ధాంజలి

పరమపదించిన పూజ్య కంచి పీఠాధిపతి, పరమాచార్యులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వాముల వారి సంతాప సభ 16 తేది ఆంధ్ర సభలో జరిగింది. శ్రీ చింతా శ్రీరామమూర్తి అధ్యక్షించారు. శ్రీ కొండా బలరామరెడ్డి, శ్రీ అల్లాడి వాసుదేవన్, ఇంగువ రాఘవ శాస్త్రి తదితరులు మాట్లాడారు.

మరణాలు

హైదరాబాదు పోలీసు విభాగాలలో పనిచేస్తున్నా, నిత్యం నెల్లూరుతో, నెల్లూరీయులతో స్నేహ సంబంధాలు కల్గి వుండే ఇన్స్‌పెక్టర్ శ్రీ బివి రాజా (మిసాల రాజా) తల్లిశ్రీమతి భూపతి రాజా అన్నపూర్ణమ్మ 10 తేది మరణించారు. ఆమెకు ముగ్గురు పిల్లలు; భర్త శ్రీ బిహెచ్‌వికె రాజా పరిశ్రమల శాఖ జాయింట్ డైరక్టరుగా రిటరైనారు. ఆయన నెల్లూరు స్పిన్నింగ్ మిల్ ఎండిగా కూడా కొంత కాలం పనిచేశారు.

* * *

నెల్లూరులో పోస్టల్ సూపరింటెండెంట్‌గా రిటైరైన శ్రీ రావిమాళ్ల వెంకట లక్ష్మీ కాంతారావు 10 తేది పరమపదించారు. ఆయనకు ఇద్దరు కుమారులు.

* * *

నెల్లూరు జి.ప్రభ. స్కూలు రిటైర్డ్ హిందీ టీచరు, వేలాది మంది



విద్యార్థులకు అభిమాన పాత్రుడు, బ్రతకలేని బడిపంతులు అన్న పదానికి

కొరవ 6 పేజీలో



సణుగుడు

(4 పేజీ కొరవ)

నాయకుడూ వారి దైన్యాన్ని తొలగించడం లేదు; ఏ చట్టమూ పసి బిడ్డల పాల బుగ్గలపై జేలే వాతలకు మందు పూయడం లేదు; ఏ పథకమూ కాలే వారి డొక్కలను పిడికెడు అన్నంతో చల్లార్చడం లేదు.

భారత దేశంలో అనాథ శిశువుగా జన్మించడం కంటే, పేదింట పురుడు పోసుకోవడం కంటే శాపము, పాపము ప్రపంచంలో మరేదీ వుండదా అన్పిస్తుంది.

బ్రతుకు పరుగు ఒక్క సెకను కాలం ఆపి ఈ పుడమి తల్లి కన్న బిడ్డల దౌర్భాగ్య జీవితాలలోకి తొంగి చూడ గల్గితే మనసు ఆర్ద్రమై పోతుంది. పదేళ్ల వయస్సు కూడా వుండదు; లోకంలోని దైన్యమంతా వారి చిన్నారి ముఖాలలో మూర్తీభవించి వుంటుంది. నిన్న ఎట్లా గడిచిందో వారు చెప్పలేరు; రేపు ఎట్లా వుంటుందో వారికి తెలియదు. ఆదరణ ఎరుగరు - ఛీత్కారాలు తప్ప; కడుపు నిండా తిండి వుండదు; ఆకలి చుట్టం వారి చిన్ని పొట్టల్లో నిత్యం మకాం చేసి వుంటుంది. చదువంటే ఏమిటో తెలియదు; రైలు పెట్టెల్లో చెత్త చిమ్ముకుంటూ, చెత్త తొట్ల దగ్గర చింపిరి కాగితాలేరు కుంటూ, రైలు పెట్టెల క్రింద దూరి ప్లాస్టిక్ ఎంగిలి కాఫీ కప్పులు ఏరు కుంటూ, బస్టాండు దగ్గర చేతులు చాచి అడుక్కుంటూ తిరిగే వందలు, వేలు, లక్షలాది మంది పిల్లలు ఎవరు? ఏ తల్లి కన్న బిడ్డలు వారు? వారి బ్రతుకుల పట్ల ఈ సమాజానికేమీ బాధ్యత లేదా? వారి జీవిత విషాదం ప్రభుత్వాల దృష్టికి రానే రాదా? ఒక్కరంటే ఒక్కరు కూడా వారి చీకటి బ్రతుకుల్లో వెలుగులు ప్రసరింప చేయడానికి ఆలోచన చేయరేమి? ఒక్కటంటే ఒక్క పథకం వారి కన్నీటిని తుడవడానికి రచించరేమి? కుళ్లిన సామాజిక శవం పై తెలియాడే పురుగుల్లాగా వారి బ్రతుకు లట్లా మట్టిలో కలిసి పోవలసిందేనా? ఎంత కాల మిట్లా?

అనాథ పసిబిడ్డల పరిస్థితి అదైతే - తల్లి దండ్రులుండ, పేదరికంపు శాపంతో బుడ్డి బొమ్మలు పట్టుకొని ఆడుకోవలసిన వయస్సులో స్పానర్లు, పెట్రోలు పైపులు పట్టుకొని పదేళ్ల వయస్సులో పెను బ్రతుకు భారం మోసే చిన్నారుల స్థితి దయనీయమైనదే. అమ్మ లాలనల ఒడిలో గారాలు పోవలసిన పసి వయస్సులో కొన్ని వేలు లక్షలు, కోట్ల మంది బిడ్డలు ఫ్యాక్టరీలలో, మెకానిక్ షాపులలో, కాఫీ హోటళ్లలో, బార్లలో పెట్రోలు బంకులలో ఒకటి రెండు రూపాయల కూలి కోసం తమ విలువైన బాల్యాన్ని తాకట్టు పెడుతున్న తీరు చూస్తే కడుపు తరుక్కు పోతుంది. బాలకార్మిక చట్టాలేమై పోయాయో, లేబర్ ఆఫీసర్లు ఎట్లా కళ్లు మూసుకొని వుంటున్నారో అర్థమే కాదు - అమ్మ కొంగు పట్టుకోవడమే సక్రమంగా చేతకాని పసికందుల చేత సుత్తులు, సమ్మెటలు ఇచ్చి పనిచేయించ వలసి రావడం కంటే ఘోరమైన పాపం ఇంకొకటి వుంటుందా!

ప్రణాళిక సంఘం సభ్యులు, ప్రధాన మంత్రులు, నేతలు ఏసి గదులు వదలి ఒక్కసారి వీధుల్లో తిరగ గల్గితే, ఈ దౌర్భాగ్య జీవుల వ్యథార్థ జీవితాలు కళ్లారా చూడగల్గితే ఎంత బాగుండును?

* * *

బ్రిటిషు వారు వెళ్తూ వెళ్తూ మన కంటించి వెళ్లిన మంచి అలవాట్లలో నూతన సంవత్సర గ్రీటింగ్స్ ఒకటి. సలక్షణమైన తెలుగు ఉగాదిని వదలి, పరాయి సంస్కృతికి ప్రతీకైన జనవరి ఒకటి నెందుకు గ్రీటింగ్స్ చెప్పడాని కెంచుకోవాలన్న వివాదం వదిలేసి చూస్తే, ఇది మంచి

కొరవ 6 పేజీలో

దాడుల భయం

(4 పేజీ కొరవ)

[illegible] రంగ [illegible] వైరీలు తెలుసు [illegible] నెల్లూరు, వెంకటగిరి, కావలి, పొదిలి, ఒంగోలు, [illegible] సర్వేపల్లి, [illegible] శ్రీహరికోటలకు సంబంధించిన వ్యాపారులు, వార్తాహరులు, [illegible] వైదికులు రంగపల్లి [illegible] అనేక [illegible] ప్రత్యక్షమవుతున్నారు. కర్ణాటక పాలకులుగా నియమితులైన [illegible] సుబేదారు [illegible] నెల్లూరు, సర్వేపల్లి, సంగం, [illegible] శ్రీహరికోటలకు చెందిన [illegible] సుబేదార్లు [illegible] చెందిన ముఖ్య వ్యాపారులు [illegible] చెన్నపురితోటి 17 - 18 వ [illegible] నిత్య పరిపాలక [illegible] చెందిన ముఖ్య వ్యాపారులు, పలువార్లు చెన్నపురితోటి 17 - 18 వ శతాబ్దాలలో నిత్య పరిపాలక, వ్యాపారిక సంబంధాలను కల్గి వుండే వారు. శ్రీహరి కోట ప్రాంతమంతా 1862 వ సంవత్సరం వరకు మద్రాసు జిల్లాలోనే వుండడం, ఆ తర్వాత 1863 వ సం.లో పులికాటు పరిసర గ్రామాలను నెల్లూరు జిల్లాకు బదలాయించడం (Govt. of Madras, G.O. No. 16, Dated 7 January, 1863) మనకు తెలిసిన సంగతే! నెల్లూరు మండలం ద్వారా ఉత్తర సర్కారులకు ప్రయాణించాలి కాబట్టి ముందు జాగ్రత్త కోసం మద్రాసు ప్రభుత్వం నెల్లూరీయులను అధిక సంఖ్యలో తమ సైనిక, రవాణా తత్సంబంధిత సిబ్బందిలో చేర్చుకొని వుండవచ్చు. పరిసరానుభవం కలిగిన నెల్లూరీయులు అధికారులైన ఆంగ్లేయులను, ఇతర ఐరోపీయులను దారి దోపిడీల నుంచి, దుండగుల బారి నుండి కాపాడుతుండే వారివి అనాది నామది. వీరికి అనువులతో వుండిన సంబంధ బాంధవ్యాలు, వస్త్ర వైపుణ్యం వీరిని కర్ణాటక చెన్నపురి ప్రాంతాలకు ఆకర్షించినట్లు తెలుస్తుంది. ఏనుగుల వీరాస్వామయ్య గారి కాశీయాత్ర చరిత్రలో ఇటువంటి వివరాలు బోయిల నుంచి పండిత శ్రేణి వరకు వార్తాహరుల నుంచి సుబేదారుల వరకు నెల్లూరీయులు ఈ కాలంలో విశేషంగా కన్పిస్తారు.

ఆర్మగాము, కొత్త పట్నం, కృష్ణపట్నం, రామాయపట్నం తదితర ఉత్తరాది వ్యాపార కేంద్రాల నుంచి 1640 - 1660 సంవత్సరాల మధ్య కాలంలో చెన్నపురికి చేరుకొన్న వారిలో కోమటి శెట్లు, రెడ్లు, వాయుళ్ళు, ముతరాసులు, పండిత బ్రాహ్మణులు ముఖ్యులు. సర్వపారంగత పండితులైన వెంకట బ్రాహ్మణుడు, కన్నప్ప బ్రాహ్మణుడు అనే యిద్దరు సోదరులు తమ పండిత లాఘవాలతో నాటి చెన్నపురి కంపెనీ ప్రభుత్వాన్ని ఊగిసలాడించారు. వీరితోటి వచ్చిన రాఘవభట్టు అనే సాంఖ్య శాస్త్రజ్ఞుడు నాటి చెన్నపురికి కరణంగా నియమింపబడ్డాడు. తర్వాత వెంకట బ్రాహ్మణుడు గతించగా అతని కుమారుడు వీరరాఘవ బ్రాహ్మణుడు క్రీ.శ. 1656 వ సం. తర్వాత తన తండ్రి స్థానంలో నియుక్తుడై కంపెనీ వారి మన్ననలు పొందాడు. దాదాపు ఇదే కాలంలో జింగిని పాలించిన తుపాకుల కృష్ణప్ప సుబేదారుని సైన్యంలో తెలుగు సీమ వారైన రెడ్లు, వైశ్యులు, బ్రాహ్మణులు తదితరులు వివిధ పదవులలో వుండినారు. క్రీ.శ. 1667 - 1668 వ సంవత్సర ప్రాంతంలో ముస్లిలు, ఫ్రెంచి వారు నిత్యం కల్గించే యిక్కట్లు భరించలేక ఆంగ్లేయులంతా చెన్నపురి ఖాళీ చేసి వెళ్లాలని ఈస్టిండియా కంపెనీ డైరక్టర్లు అభిప్రాయ పడ్డారు. వెంటనే స్థానికులైన తెలుగు వారందరూ సమావేశమై తాము దాడులకు పాల్పడే మహమ్మదీయులను, ఫ్రెంచి వారిని ఎదిరించి తరిమి కొట్టి చెన్న నగరాన్ని రక్షింప గలమని ఆంగ్లేయులకు ధైర్యం చెప్పారు. అనాటికి కొందరు తెలుగు దొరలు మహమ్మదీయులుగా మారినట్లు కన్పిస్తుంది. కాశీవీరన్న అనే వర్తక పాలకుడు హసన్ ఖాన్ అని పిలువబడుతుండే వాడు. ఇటువంటి వారి వల్ల కూడా సమస్యలు ఉత్పన్నమయ్యేవి. 1680 లో వీరన్న చనిపోగా శివాన్ని కాల్చాలా లేక పూడ్చాలా అనే తగాదా రేకెత్తితే బ్రిటిష గవర్నరు స్ట్రేన్‌షామ్ మాస్టర్ (Etreynsham Master) కలుగజేసుకొని అతడు హిందువేనని రుజువు చేసి మహమ్మదీయుల మతాంతీకరణకు కళ్లెం వేశాడు. అదృష్టవశాత్తు 1672 సం.లో అప్పటి ప్రాంతీయ నవాబు నెఖ్నాం ఖాన్ చనిపోవడంతో ఇటువంటి ఇబ్బందులు కొన్ని తగ్గాయి.

చెన్నపురికి కావలసిన నిత్యావసర వస్తువులైన వంట చెరకు, ధాన్యం, పప్పులు, నెయ్యి వగైరాలలో చాలా భాగం నెల్లూరు ప్రాంతాల నుంచే సరఫరా అవుతుండేది. వంట చెరకు, కలప శ్రీహరి కోట పరిసర అడవుల నుండి చెన్నపురికి చేరుతుండేది. వడ్లు, జొన్నలు, రాగులు ధాన్యం పెన్నానది పరిసరాల నుండి [illegible]ానికి చేరుతుండేవి. వీటన్నిటిని తెచ్చే నెల్లూరు - చెన్నపురి టోకు వర్తకులు మదరాసు కడలి కర బీచ్ లోని గోదాములలో నిల్వ చేసే వారు. కాగా డగ్గస్ అనే ఇంగ్లీషు వ్యాపారి 1770 - 1780 దశకంలో చాలా గోదాములను, వాటి వర్తకులను మభ్య పెట్టి అతి తక్కువ ధరలకే కొని, వెంటనే వేరే ముఠాలకు చెందిన వ్యాపారులకు అత్యధిక ధరకు విక్రయించడంతో మోసపోయిన స్థానిక వర్తకులు ప్రభుత్వానికి డగ్గస్ మోసం గురించి ఫిర్యాదు చేశారు. వీరిలో చాలా మంది ఫిర్యాదు దారుల పేర్లు 17 డిశంబరు 1779 వ తేదిన వెలువడిన మద్రాసు ప్రభుత్వపు Public Department Consultations అనే రికార్డులలో వున్నాయి.

(కొరవ వైవారం)



నెల్లూరు ముచ్చట్లు

(5 పేజీ కొరవ)

నిర్వచనం అనదగిన వాడు శ్రీ సుం[illegible] చెంగయ్య గూడూరులో మరణించారు; ఆయన వయస్సు 83 సంవత్సరాలు.

* * *

జమీన్‌రైతు మాజీ కంపోజిటరు, మూలపేట హై స్కూలు ఉద్యోగి శ్రీ నావూరు శ్రీనివాసులు 30 తేది మరణించారు.

పై కుటుంబాల వారికి మా సానుభూతి.

నెల్లూరు సంగతులు

(4 పేజీ కొరవ)

శివప్రతాప్ రెడ్డి, డి. రవికుమార్ రెడ్డి నాయకత్వంలో 12 స్కూళ్లు సందర్శించి 3,205 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. వుచితంగా 20 వేల రూపాయల విలువ చేసే మందులు పంచడంతో పాటు సలుగురు దాతల నుంచి నేత్రాలు సేకరించి మదరాసుకు పంపారట. 325 మంది వద్ద నేత్ర దాన వాగ్దానాల పత్రాల పై సంతకాలు పెట్టించుకొన్నారు. స్వర్గీయ ఏనుగ పట్టాభిరామి రెడ్డి ట్రస్ట్ సమకూర్చే లక్ష రూపాయలతో కంటి ఆసుపత్రిని నెలకొల్పి ఇక్కడే ఐ బ్యాంక్ కూడా నెలకొల్పాలన్న పథకం వున్నట్లు కార్యదర్శి డి. భరత్ కుమార్ రెడ్డి చెబుతున్నారు.

సణుగుడు

(5 పేజీ కొరవ)

అలవాటే. సందర్భం ఏదైతేనేమి - నిత్యం కలువడానికి వీలు కాని స్నేహితులు, శ్రేయోభిలాషులు, హితులు, బంధువులు పరస్పరం తమ అభిమానాన్ని తెల్పుకోవడానికి గ్రీటింగ్స్ కంటే సులువైన, హార్దికమైన మార్గం ఇంకొకటి వుండదు కదా! స్వయంగా కలిసి పలకరింపులు చేసుకునే పాత రోజులా ఇవి? ఈ రాకెట్ యుగంలో అంత తీరిక, వ్యవధి ఎవరి కుంటాయి?

నాకు మాత్రం గ్రీటింగ్స్ పంపే అలవాటు లేదు. అది బద్ధకమనండి, పీనాసి తనమైనా అనుకోండి. కాని అసంఖ్యాకమైన మిత్రులు మాత్రం ప్రతి ఏటా విడవకుండా నన్ను కార్డులతో పలకరిస్తూనే వుంటారు. అది నా అదృష్టమేమో!

ఈ ఏడాది వచ్చిన గ్రీటింగ్స్‌లలో సెక్సాలజిస్ట్ అర్హత వుండీ, సెక్స్ వ్యాధుల స్పెషలిస్ట్‌గా మాత్రమే ప్రాక్టీస్ చేస్తూ, జీవితాన్ని ఒక జోక్‌గా భావించి నవ్విస్తూ, నవ్వుతూ కాలం గడిపే డాక్టర్ జెపి రెడ్డి గారి కార్డు చూచి పారేయాలన్నట్లు కాకుండా, గోడకు తగిలించి ఏడాదంతా చూసుకోవాలన్నట్లుగా వుంది. నెల్లూరులో చాలా మంది ఇళ్లలో ఈ కార్డ్ వ్రేలాడుతుంటుంది- బహుశా!

వయస్సుకు ముసలి తనం వచ్చినా, మనసు పసిదిగా వుంచుకో గల్గుతున్న భాగ్యశాలి, న్యాయవాది శ్రీ అనంత రామయ్య సారా నిషేధం దేశ భక్తి యుత బాధ్యత అన్న సందేశంతో పలకరించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ జనార్దన రెడ్డి గారు ఈ సారి సతీసమేతంగా శుభాకాంక్షలు చెప్పారు. జిఎన్‌టియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ గోపాల రెడ్డి గారి నెమలి బొమ్మ కార్డు పటం కట్టించి పెట్టుకో దగినంత ముచ్చటగా వుంది. స్వర్గీయ జస్టిస్ అన్సారీ కుమార్తె శ్రీమతి ఫరిదా హుసేన్ జ్ఞాపకంగా బొంబాయి నుంచి పలకరించడం వారి కుటుంబానికి నెల్లూరు పట్ల గల అనురాగానికి చిహ్నం. డాక్టర్ ఇండేల మాలకొండా రెడ్డి గారికి తను పెంచి పెద్ద చేసిన సంస్థల చిత్ర పటాలే ముఖచిత్రంగా కార్డు పంపారు. అంతటి భాగ్యం ఎందరికి దొరుకుతుంది?

మనిషిలో చైతన్యం వస్తేనే అభ్యుదయం అన్న మంచి సూక్తి చెప్పారు జయంపు కృష్ణ. మంచికి విజామర, వంచనకు వజ్రాయుధం చేత బూనమని నలపో ఇద్దరు మిత్రుడు తిరుమూరు సుధాకర రెడ్డి; సంబూర్ ల్యాబ్స్ మోహన రావు గారు మంచి చేస్తున్న మనిషి - ఆయన కార్డు చూస్తేనే అది అర్థమై పోతుంది. చిత్తూరు సహకార శాఖాధికారి ఎం. గోపాల రావు గారు వెంకటేశ్వరుడి దయమాపై ప్రసరించాలని ఆకాంక్షించారు. ఎవి కృష్ణారెడ్డి గారి మనసు వలెనే ఆయన కార్డు సెలక్షన్ సుందరంగా వుంది. ఎనభై ఏళ్లు నిండినా ఏ మాత్రం వంటి బిగి తగ్గని స్వామిదాస్ స్కూలు స్వామిదాస్ గారు ప్రేమ చిహ్నం పంపారు. ఇప్పుడు ముసలివాళ్ల ప్రేమభావనలే కదా రాజకీయాలలో చర్చలో వుండేది. వెంకటగిరి న్యాయవాది, ఒకనాటి తెలుగు మహిళా గిరిజా కుమారి, పొదుపైన రీతిలో గ్రీట్ చేశారు. మహారాష్ట్రలో పేరు కూడా వినని పింగాలి అనే గ్రామం నుంచి మా పాఠకుడు ఎన్. భాస్కర రెడ్డి గుర్తుగా పలకరించారు. పత్రికకు ఇటువంటి అభిమానులే ప్రాణం. రసిక్ గారు పూలగుత్తులతో ప్రేమాభిమానులు చిలకరించారు. నిప్పో సుబ్బారావు గారి శుభాకాంక్షలు వారి కంపెనీ హుందాతనానికి తగినట్లే వుంది. పాలిటెక్నిక్ బలరామ రెడ్డి గారి కార్డు ఆయన హోదాలు, పదవులతో నిండి పోయి వుంది. ఎప్పుడూ లేనిది కెవిఆర్ చంద్రయ్య కూడా కొత్త అలవాటు చేసుకొన్నారు. టెక్స్‌టైల్ కార్పొరేషన్ ఛైర్మన్ పి. రంగయ్య గారి రాధా మాధవుల చిత్రం రమణీయంగా వుంది.

ఇంకా ఎందరో మిత్రులు మర్చిపోకుండా కొత్త సంవత్సరం కొత్త రోజు పలకరించారు. అందరినీ పేరు పేరునా పలకరించడం అసాధ్యం; వారందరికీ నా ధన్యవాదాలు.

నిత్యం సమస్యలున్నా నిమ్మసాగు నెల్లూరు మెట్ట రైతులకు నిజంగా వరమే!

భారతదేశంలో పండించబడే నిమ్మకాయల్లో 25 శాతం; ఆంధ్రప్రదేశ్‌లో పండించబడే నిమ్మకాయల్లో 50 శాతం పైబడి నెల్లూరు జిల్లాలోనే పండించ బడుతున్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా జిల్లాలోని మెట్ట ప్రాంత రైతులు నిమ్మసాగు వైపు మొగ్గుచూపడంతో ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో దాదాపు 64 వేల ఎకరాల్లో నిమ్మతోటలు ఉన్నాయి. అనుకూలమైన

* లారీలు, రైళ్ల కొరతతో కాయలు కుళ్లి పోతున్నాయి
* గూడూరు నుంచి ఏటా 50 కోట్ల ఎగుమతి
* పరిశ్రమలు లేకపోవడం పెద్ద లోపం!

పర్యావరణ పరిస్థితులు, గిట్టుబాటు ధరలు ఉండడంతో రైతులు సహజంగానే నిమ్మతోటల వైపు మొగ్గుచూపారు.

జిల్లాలో మండల వారీగా ఉన్న నిమ్మ తోటల విస్తీర్ణం

మండలం	విస్తీర్ణం ఎకరాల్లో
పొదలకూరు	9,235
రాపూరు	7,416
సైదాపురం	7,256
కలువాయి	6,123
గూడూరు	6,238
మనుబోలు	4,675
బాలాయపల్లి	4,232
దక్కిలి	3,282
ఓజిలి	3,495
చిల్లకూరు	2,424
వెంకటగిరి	871
వెంకటగిరి	871
చేజర్ల	632
నాయుడుపేట	416
ఆత్మకూరు	423
కలిగిరి	1,215
జలదంకి	512
వింజమూరు	1,423
ఉదయగిరి	416
మొత్తం	63,766

నిమ్మతోటల పెంపకం లాభసాటిగా ఉన్ననూ, సాంకేతిక పరంగా చూస్తే నవీన విజ్ఞానం అందుబాటులో లేదు. అంటే నిమ్మసాగులో రైతులకు ఎదురవుతున్న సమస్యలకు శాస్త్రీయ పరిష్కార మార్గాలు కనుగొన బడలేదు. కొద్దో గొప్పో ఉన్న విజ్ఞానాన్ని కూడా రైతులు వినియోగించు కోవడం లేదు.

అందువల్ల, జిల్లాలోని నిమ్మ రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని, వారికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు, వారు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపేందుకు, భవిష్యత్‌లో వారు నిమ్మ సాగులో ఎదుర్కొన వలసిన సమస్యలు గుర్తించి, వాటికి

డా. సిద్దారెడ్డి ఈశ్వర రెడ్డి
నిమ్మపరిశోధనా స్థానం,
పెట్లూరు

జవాబులతో తయారుగా ఉండేందుకు, 21.1.91 న అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి వెంకటగిరి మండలం పెట్లూరు వద్ద నిమ్మపరిశోధనా స్థానాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇది శ్రీ జనార్ధన రెడ్డికి జిల్లా రైతాంగ సమస్యల పట్ల ఉన్న అవగాహనను, శాస్త్ర, సాంకేతిక పరిశోధనాలయాలు, పరిశోధనల పట్ల ఉన్న మక్కువను సూచిస్తుంది.

జిల్లాలోని వివిధ మండలాలలో ఉన్న వ్యవసాయ వాతావరణ పరిస్థితుల వల్ల నాణ్యమైన నిమ్మకాయలను మన రైతులు పండిస్తున్నారు. జిల్లాలో పండే నిమ్మకాయలు గూడూరు ప్రధాన కేంద్రంగా అనునిత్యం రైళ్లలోనూ, లారీలలోను, యావద్భారత దేశానికి రవాణా అవుతున్నాయి. మనం పండించే నిమ్మకాయలు అన్నీ గూడా తాజా రూపంలోనే వినియోగిస్తున్నారు. పచ్చి వ్యాపారంగా పిలవబడే నిమ్మకాయల అమ్మకం, రవాణాలో ఇటు రైతులు, అటు వ్యాపారస్తులు ప్రతిరోజూ సమస్యలతో సతమత మవుతున్నారు. కాయలు కోసిన తరువాత నిలువ చేసుకోలేరు కనుక అయిన కాడికి వ్యాపారస్తులకు అమ్మాల్సిందే! వాటిని కొన్న వ్యాపారస్తులు కూడాను రోజు బొంబాయి, ఢిల్లీ, బెంగుళూరు తదితర మార్కెట్లలో ఉన్న ధరలను ఫోను ద్వారా తెలుసుకొని తమ కమీషను మినహాయించుకొని, మిగిలిన మొత్తాన్ని రైతులకు చెల్లించాల్సిందే! ఇక ఇక్కడ నుంచి వ్యాపారస్తుల కష్టాలు మొదలు. కొన్ని కాయలను వాటి గమ్యస్థానాలకు త్వరితంగా చేర్చాలి. అందుకు లారీలు, రైళ్లు అనుకూలం. సరైన వ్యాగను సదుపాయం లేక లారీల మీద ఎక్కువగా ఆధార పడుతున్నారు. దానితో లారీల వాళ్లు అడిగిన రేటు ఇవ్వాల్సిందే; అది నిండా 10 మైళ్ళు కదలలేని లారీ అనా, సిరియల్ ప్రకారం పెట్టుకోవల్సిందే. పచ్చి వ్యాపారం, కాయలు నిలువ ఉండవు, రవాణా ఆలస్యం అయ్యే కొద్దీ వేల రూపాయల విలువ చేసే ఎంతో శ్రమకోర్చి పండించిన నిమ్మకాయలు, మార్గమధ్యంలోనే కుళ్ళి, పాడై పోతాయి. ఈ నష్టాన్ని వ్యాపారస్తులు ఒక్కరే భరించకుండా, తమకు కాయలు అమ్మిన నిమ్మరైతులకు కూడా పంచి పెడతారు. ఏమైనా

తుఫాన్లు వచ్చినా
కొత్త తోటలు
పెరిగినా
ఎన్ని సమస్యలున్నా
జిల్లాలో నిమ్మసాగు
ఎప్పటికీ
లాభదాయకమే!

అంటే యూనియన్లు, లారీల బంద్, సమ్మెలు; వీటివల్ల నిమ్మరైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

కొరవ 8 పేజీలో

జిల్లా వార్తలు

కలిచేడు మంచినీళ్లలో పురుగులు

కలిచేడు మైకా కార్మిక సంస్థ నీటి పథకం ద్వారా సరఫరా అయ్యే నీటిలో క్రిమి కీటకాలు ప్రత్యక్ష మవుతున్నాయి. పేరుకు కార్మిక సంస్థ నీటి పథకమైనా దీని ద్వారానే గ్రామం మొత్తం నీళ్లు సరఫరా అవుతాయి. ట్యాంకులను తరచూ శుభ్రం చేయక పోవడం వల్ల నాచు పేరుక పోయి వున్నాయి. ఇటీవల స్కూలు పిల్లలకు మధ్యాహ్న భోజన సమయంలో మటన్ భోజనాన్ని తలపింప చేయాలని కాబోలు పురుగులను నీటితో సహా సరఫరా చేసే సరికి పిల్లలు ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేశారు. వారు ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేసినా ఫలితం లేక పోయిందట. ట్యాంకు చుట్టు పక్కల ప్రాంతాల్లో భరించరాని దుర్గంధం నిత్యం వెదజల్లుతున్నా పరిస్థితులను పట్టి పట్టే నాథుడే కరువయ్యారు.

* * *

వెంకటగిరిలో వస్తువులన్నీ బ్లాక్‌లోనే!

వెంకటగిరి దక్షిణపు వీధిలోని లాడ్జిలో పేకాట ఆడుతున్న వారి పై సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పేరయ్య దాడి చేసి ఎనిమిది మందిని పట్టుకున్నారు. వీరందరినీ టౌన్‌లో ఒకరి చేతులు ఒకరికి కట్టి వూరేగించారు. అరెస్టు చేసినట్లు చెప్పిన వీరిని రాత్రికి రాత్రే స్వంత జామీను పై విడుదల చేయడంలోని మతలబు ఒక్కొక్కరు 500 రూపాయలతో చేతులు తడపడమేనని పలువురు చెవులు కొరుక్కొంటున్నారు. వెంకటగిరి లాడ్జిల్లో ఇటీవల పేకాట [illegible] సాగిపోవడానికి [illegible] అందుతున్న మామూళ్లే [illegible] సర్వత్రా [illegible]

చెన్నూరు మిత్రమండలి

గూడూరు మండలం చెన్నూరు గ్రామంలోని స్వచ్ఛంద సేవా సంస్థ మిత్రమండలి కొత్త కార్యవర్గ ఎన్నికలు 9 తేది జరిగాయి. గౌరవాధ్యక్షులుగా యస్.వి. కృష్ణయ్య, అధ్యక్షునిగా కె. వీరభద్రయ్య ఎన్నికయ్యారు.

రాపూరు ట్రాఫిక్ నరకం

రాపూరు పాత బస్టాండు నుండి ఇద్దలయ్య దేవాలయం వరకు ప్రతి రోజూ ట్రాఫిక్ ఆగిపోతుండడంతో [illegible] పడరాని పాట్లు పడుతున్నారు. ప్రతి దినం ఈ మార్గానే పెంచలకోన, కలువాయి గ్రామాలకు బస్సులు పాత బస్టాండు మీదుగా పోవాలి. ఇటీవల ఈ ప్రాంతంలో సిమెంటు రోడ్డు వేసి ఇరు ప్రక్కల మార్జిన్‌ను సరిచేయక వదలి వేయడం వల్ల గుంటలు పడి ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు అవి రోడ్డు దిగలేక ముందుకు కదలలేక గంటల తరబడి ట్రాఫిక్ నిలచి పోతున్నది. దుకాణాల వారు రోడ్డును ఆక్రమించి వుండడం కూడా సమస్యలు సృష్టిస్తోంది. బస్సులు నిర్దేశించిన స్థలంలో గాక పశువుల ఆసుపత్రి ముందు పార్కింగ్ చేయడం కూడా ట్రాఫిక్‌కు అడ్డంకిగా తయారయ్యింది. ఇంత జరుగుతున్నా ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తీసుకొన్న చర్యలంటూ ఇప్పటి వరకు ఏమీ లేవు.

గూడూరు రోటరీ పోలీస్ పోస్ట్

అమెరికా నుండి గూడూరు వచ్చిన రోటరీ జి.ఎస్.ఇ. టీమ్ సభ్యుల పర్యటనను పురస్కరించుకొని గూడూరు క్లబ్ వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. రైల్వే స్టేషన్ వద్ద నిర్మించిన ట్రాఫిక్ పోస్టును రోటరీ గవర్నరు దొడ్ల భాస్కర రెడ్డి ప్రారంభించారు. దీని నిర్మాణానికి అయిన మొత్తం 15 వేల రూపాయలను రోటరీ కార్యదర్శి ఎం. రమేష్ భరించారు. మరో సభ్యుడు ధనుంజయ రెడ్డి ఇచ్చిన విరాళంతో ఐడిపి బాలికోన్నత పాఠశాలకు మోటార్ పంప్ సెట్ బహూకరించారు. 7 తేది రాత్రి డి.ఎస్.ఆర్. హాల్‌లో రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షులు జి. సనత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. జాతీయ రహదారి పై గొలగమూడి సెంటరు వద్ద భక్తుల కొరకు లక్ష రూపాయల వ్యయంతో ప్రయాణీకుల వసతి మందిరం నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అమెరికా రోటరీ టీమ్ లీడరు జాన్

కొరవ 8 పేజీలో

వాసిలి హరిజనవాడకు విద్యుత్ వెలుగు!

ఆత్మకూరు మండలం వాశిలి గ్రామంలో కొత్తగా ఏర్పడిన మూడవ హరిజన కాలనీ వీధి లైట్ల పథకానికి శాసన సభ్యులు డాక్టర్ సుందర రామరెడ్డి 12 తేది పూజచేసి, కాలనీలో వయోవృద్ధుడు పచ్చా లక్ష్మయ్య చేత స్విచ్ ఆన్ చేయించారు. ఇన్‌ఛార్జి సర్పంచ్ గంగా శ్రీనివాసులు సమస్యల చిట్టాను శాసన సభ్యునికి అందించారు. వున్నత పాఠశాలలో చాలినన్ని గదులు లేక చెట్ల క్రింద క్లాసులు నిర్వహిస్తున్నట్లు, ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ చాలక గ్రామంలో లైట్లు గుడ్డి దీపాలుగా వెలుగు తున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యలు తప్పక పరిష్కరిస్తానని తన నియోజక వర్గ అభివృద్ధి గ్రాంటు నుండి 25 వేలు ఇస్తానని మరో 25 వేలు పంచాయితీ భరించి పాఠశాలలో అదనపు గదులు నిర్మించుకోవాలని సలహా యిచ్చారు. ఎమ్మెల్యే వెంట రికో మేనేజింగ్ డైరక్టర్ ఆర్. సుబ్రహ్మణ్యం, మండలాభివృద్ధి [illegible] కూడా వచ్చారు.

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్ధ సంవత్సర చందా రూ. 50/-

ప్రకటన

నెల్లూరు టవును కాపురస్తుడున్ను, మా కక్షిదారుడున్ను అయిన వేమూరు పిచ్చయ్య కుమారుడు నారాయణయ్య నెల్లూరు టవును కాపురస్తుడు పొట్టెం పుల్లయ్య కుమారుడు వీరాస్వామి మీద నెల్లూరు సబార్డినేటు జడ్జి గారి కోర్టులో O.S. No. 121/88 నంబరున దావా వేసి I.A. 32/88 నంబరున సదరు వీరాస్వామి గారి తాలూకు నెల్లూరు టవును ట్రంకురోడ్డులో ఇంటి నెం. 21 & 17/303 (రోజ్ లాండ్ లాడ్జి) గల మిద్దె ఇల్లును హాలు జప్తు చేయబడి సదరు జప్తు Pending లో వున్నది. సదరు జప్తుని మధ్యవరచి సదరు వీరాస్వామి సదరు ఇంటిని పరాధీనము చేయప్రయత్నములో వున్నట్లు తెలియుచున్నది. సదరు ఆస్తిని ఎలాంటి పరాధీనములు చేసినను చెల్లవనిన్ని, మా కక్షిదారుని బద్ధ పరచవనిన్ని, యిందు మూలముగా తెలియజేయడమైనది.

ఎస్.వి. శర్మ
16.1.94 అడ్వొకేట్, నెల్లూరు

ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియ జేయుట ఏమనగా
ఇందుకూరు పేట మండలం కొత్తూరు గ్రామ వాస్తవ్యుడున్నూ శ్రీ వాగారెడ్డి యానాది రెడ్డి గారి కుమారుడున్నూ అయిన సురేష్ కుమార్ రెడ్డి గారు "కొడూరు పాడు Pacs" నుండి ట్రాక్టరు కొను నిమిత్తము తన తండ్రి గారైన శ్రీ వాగారెడ్డి యానాది రెడ్డి గారు మిుంగడ వెంగయ్య కుమారుడు శేషయ్య గారి వద్ద డాక్యుమెంటు నెం. 486/1964 ది ద్వారా కొనుగోలు చేసినట్టి ఇందుకూరుపేట గ్రామ లెఖ దాఖలా ఆస్తిని తాకట్టు మాపి అప్పుకోరి యున్నారు ఈ విషయమై ఎవరైన ఏ విధమైన అభ్యంతరములున్ననూ ఈ ప్రకటన తేది నుండి 10 రోజుల లోగా "కొడూరు పాడు Pacs" సెక్రటరి గారికి లిఖిత పూర్వకముగా తెలియ గోరుచున్నాము.

వి. రవీంద్రారెడ్డి
సెక్రటరీ, పిఎసిఎస్, కొడూరుపాడు

శివారెడ్డి పద్యాలు

కాంగ్రెస్సు

కాంగ్రెసుంటె వాలు కల్పద్రుకొన వారు
అప్పుడా దినాల్లో అరవరాని
భక్తి, ఈ దినాల్లో బయట యుంటాకూడ
కన్ను బున్ను ఏమి కాలమహిమ!

ఆ మహాత్మ గాంధి అవతరించకపోతె
జననమొందకుంటె జవహర్‌లాలు
తల్లి ఇందిరమ్మ తన కెందుకనుకుంటె
భారతీయుడా నీకు బందిఖానె

నేదురుమల్లి

నీవు సెంట్రల్‌మినిస్టు నేరొ రేపొ మాపొ
తిరుగులేదు ఈదు తీర్పు యిస్తె
కవిని నేను చెలిత కాని లొక్కటిలేదు
నీకు ప్రతిది తెలుసు నేదురుమల్లి

కవికి నాకు ఏమికాన్క నేదురుమల్లి
అనతియ్యి దింతొ అయ్యిపొయ్యె
దేమిలేదు కవిని ఏదేదొ అంటుంట
వ్యర్థ జంబుకాన్ని ప్రొద్దుపోక

కవికి నాకు నీదు కరచాలనము జాలు
పంచదార నీదు పలుకుజాలు
అది నుంచి నీవందించె రెస్పక్టు
అంతె జాలు లక్షలవసరంల

కంచికామకోటి పీఠాధిపతి

పేరు కంచికోటి పీఠాధిపతి స్వామి
కన్ను మూసె దివికి కదలిపోయి
పోయినోరు తిరిగి పుట్టెది యిక లేదు
ఎంతటోరు కూర అంతె వెల్లు

చిన్న చితక గాదు శ్రీ కృష్ణ పరమాత్మ
పేరు ఇండియాలో శ్రీరాముడు
కాన రావరంల కవి కంట్లో పడదంల
అంతుపంతు లేదు యింతవరకు

కళ్ళు పొరలు చూపు కనిపించటం లేదు
కలము ముందుటాల కదలదంల
ఏటి రాసైంది ఎప్పుడేమవర్తొ!
చెడ్డమంచి మనకు చెప్పిరాదు

నిమ్మ

(7 పేజీ కొరవ)

నిమ్మ పండించే పల్లెల నుంచి గూడూరుకు రోడ్డు సదుపాయాలు చక్కగా ఉన్నందున, గూడూరు నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు నిమ్మకాయలను చేరవేసేందుకు రైళ్ళు ఉన్నందున నిమ్మ వ్యాపారానికి గూడూరు ప్రధాన కేంద్రంగా వుంది. ఇక్కడ సాలీనా 40 - 50 కోట్ల రూపాయల నిమ్మ వ్యాపారం జరుగుతుందనేది కొద్ది మందికి మాత్రమే తెలిసిన రహస్యం. అలాగే ఎంతో మందికి ఉపాధి కూడా కల్పిస్తున్నది. నిమ్మకాయల గ్రేడింగు దగ్గర్నుంచి, వేలం వేయడం, గడ్డి నింపిన గోతాములో ప్యాకు చేయడం, వాటిని లారీల్లో లేదా రైళ్ళలో లోడు చేయడం, ఇలా ప్రతిదశలో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నది.

నిమ్మ సాగులో హెక్టారుకు 25 నుంచి 28 టన్నుల దిగుబడి పొందే సామర్థ్యం మనకున్న ప్పటికీ, మన సరాసరి దిగుబడి హెక్టారుకు 5 నుంచి 15 టన్నులు మాత్రమే.

ప్రతి సంవత్సరం 6.81 శాతం ఉత్పత్తి అధిక మవుతుందని అంచనా.

ప్రస్తుతం తాజా రూపంలోనే కాయలు వాడబడుతున్నా, నిమ్మరసం, నిమ్మ కార్డియల్, క్యాండీ, సిట్రిక్ ఆమ్లం, పెక్టిన్, తోలు నుంచి నూనె తీయడం వంటి పరిశ్రమలు స్థాపించవచ్చు.

గూడూరు దగ్గర నిమ్మకాయల మీద ఆధార పడ్డ పరిశ్రమ ఒకటి నడుస్తూ ఉంది. అక్కడ ముఖ్యంగా పెక్టిను, నిమ్మ నూనెలను మాత్రమే

నెల్లూరు జిల్లాలో నిమ్మకాయల ధరల తీరు

నెల	రోజుకు అమ్ముడయ్యే కాయలు		
	మొదటి రకం బస్తాధర	రెండవ రకం బస్తాధర	మూడవ రకం బస్తాధర
	ప్రతి బస్తాలో 75 కిలోల నిమ్మకాయలుండును.		
అక్టోబరు (సీజను మొదలు)	2000 బస్తాలు రూ. 300 - 500	850 బస్తాలు రూ. 100 - 400	640 బస్తాలు రూ. 50 - 100
నవంబరు (వర్షాల వల్ల దిగుబడి తక్కువ)	1500 - 1750 బస్తాలు రూ. 250- 350	525 -675 బస్తాలు రూ. 75 - 250	350 - 550 బస్తాలు రూ. 40 - 75
జనవరి (సంక్రాంతికి ముందు రేటు ఎక్కువ, సంక్రాంతి తర్వాత రేటు తక్కువ)	1600 - 2500 రూ. 175 - 425	1200 - 1650 రూ. 75 - 250	700 - 1400 రూ. 80 - 130
మే	3250 - 6200 రూ. 1500 - 2500	2500 - 4200 రూ. 800 - 1300	1850 - 3500 రూ. 600 - 1000

వీటికి మధ్యస్తంగా కాయలకున్న మచ్చలు, డాగులు, రంగు, నిల్వగుణాలను బట్టి ఇతర గ్రేడులు కూడా ఉంటాయి.

తయారు చేస్తున్నారు. వీటి తయారీకి నాణ్యమైన కాయలు వాడినా, నాసిరకం కాయలు వాడినా పెద్దగా వ్యత్యాసం లేనందువల్ల, ఈ ఫ్యాక్టరీలో ఇతర అవసరాలకు పనికి రాని నాసిరకం నిమ్మకాయల్ని మాత్రమే వాడడం గమనార్హం.

జిల్లాలో సగటు వర్షపాతం 980 మి.మీ. సగటు ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల నుంచి మే నెలలో అత్యధికంగా అంటే 40.6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది. ఉష్ణోగ్రతలు జనవరి నుంచి మే వరకు క్రమేపి హెచ్చుతూ మే నుంచి డిసెంబరు వరకు తగ్గుతాయి.

నిమ్మకాయల గ్రేడు

మొదటి రకం 4.5 సెం.మీ. బాగా ముదిరిన కాయ. సాధారణ రవాణాలో పండడం ప్రారంభిస్తుంది మచ్చ, డాగులు ఉండవు.

రెండవరకం 3.5 సె.మీ. నుంచి 4.5 సెం.మీ. వరకు నిమ్మకాయలు సాధ్యమైనంత వరకు ఒకే రంగు కలిగి వుండాలి. కాయపూర్తిగా ఆకు పచ్చరంగులో ఉండవు.

మూడవ రకం 3.5 సెం.మీ. అంతకు తక్కువ కాయలు మచ్చలు డాగులు కలిగి ఉండకూడదు కాయకుదెబ్బ తగిలి ఉండకూడదు.

ఉత్తర భారతదేశంలో ఉండే ఉష్ణోగ్రతకు గూడూరులో నిమ్మకాయల రేటుకూ అవినాభావ సంబంధం వుంది. హిమాలయాలలో మంచు కురిసి ఉత్తర భారతదేశంలో ఉష్ణోగ్రత తగ్గితే, ఇక్కడ నిమ్మకాయల రేటు కూడా పడిపోతుంది. అక్కడ ఉష్ణోగ్రత హెచ్చితే గూడూరులో నిమ్మకాయల రేటు హెచ్చుతుంది.

నిమ్మరైతులు తరచూ తుఫానుల వల్ల నష్టపోతున్నా, ఇతర సమస్యల వల్ల సతమత మవుతున్నా, నిమ్మచెట్టు ఆస్తి కాదు అని రైతులు స్థిమితంగా ఉన్నా, నిమ్మతోటలు విస్తరిస్తూనే వున్నాయి. ఎకరాకు 100 మొక్కలు అవసరం అనుకుంటే, గత సంవత్సరం ఆర్మేనిపాడు, ఓజిలి గ్రామాల్లో ఉన్న రైతుల నర్సరీల నుంచే దాదాపు 15 లక్షల నిమ్మ మొక్కలు అమ్ముడయ్యాయి. ప్రతి సంవత్సరం ముదురు తోటలు కొట్టేసి తిరిగి నాటేవే గాక, దాదాపు 2500 ఎకరాలు కొత్తగా నిమ్మతోటల క్రిందకు తెస్తున్నారు. జనాభా పెరగడం, ప్రజలు తాజా నిమ్మకాయల వినియోగాన్ని ఎక్కువ చేసుకుంటున్నందున రాబోయే రోజుల్లో నిమ్మతోటల విస్తీర్ణం పెరిగి కాయల ధరలు తగ్గుతాయి, రైతులు నష్టపోతారు అనే ఊహకు తావేలేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు నిమ్మతోటల వైపు దృష్టి సారిస్తున్నారు. ప్రత్యేకించి మెట్ట ప్రాంతాలలో నాకు పది ఎకరాల మాగాణి ఉందని చెప్పుకోవడం కన్న నాకు 200 నిమ్మ చెట్లు ఉన్నాయి అని చెప్పుకోవడానికే రైతు గర్వపడుతున్నాడు.

కృతజ్ఞతలు: నిమ్మకాయల ధరలను గురించి సవివరంగా విశ్లేషించి చెప్పిన అభ్యుదయ రైతు శ్రీ తలమంచి పిద్దారెడ్డి, గూడూరు వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.

జిల్లా వార్తలు

(5 పేజీ కొరవ)

హాల్‌మెన్ గూడూరు క్లబ్ సేవలను ప్రసంసించారు. రోటరీ ఇన్నర్ వీల్ ప్రెసిడెంటు శ్రీమతి దీపికి భాస్కర రెడ్డి కొత్త సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులకు మెరిట్ అవార్డులను అందజేశారు. పెరిక బృందం లోని బాబ్ హాల్‌మెన్, టామ్ వాల్టన్, లిండా, మిల్‌సెంటు, స్టీవాల గౌరవార్థం భోగి మంటల మధ్య సాంప్రదాయ పద్ధతిలో విందు జేశారు.

తుమ్మగుంటలో మకర జ్యోతి

తుమ్మగుంటలో అయ్యప్ప స్వామి ఆలయంలో మకర సంక్రాంతి పర్వదినాన మకర జ్యోతి వుత్సవానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. దీపారాధనలు, కర్పూర జ్యోతుల కార్యక్రమం ముగిసాక సాయంత్రం అయ్యప్ప నామస్మరణ మధ్య మకర జ్యోతి దర్శనం గావించారు. అనంతరం వేడుకగా గ్రామోత్సవాన్ని శాశ్వత వుభయకర్తలైన మాగుంట సోదరులు కన్నుల పండుగగా నిర్వహించారు. తరలి వచ్చిన భక్తకోటికి బత్తిన కుమార స్వామి రెడ్డి ప్రసాద వినియోగం చేశారు.

బ్లాక్ మార్కెట్‌లో నిత్యావసర వస్తువులు

వెంకటగిరి మండలంలో చౌక ధరల దుకాణాల నుండి సరఫరా కావలసిన నిత్యావసర వస్తువులు బ్లాక్ మార్కెట్‌కు తరలి పోతున్నాయి. దీని వల్ల ప్రభుత్వం సరఫరా చేసే వస్తువులను ప్రజలు బ్లాక్ మార్కెట్‌లో కొనవలసిన దుస్థితి దాపురించింది. డీలర్లు సరుకును స్టాక్ పాయింట్ల వద్ద అమ్మి పారవేయడం, నెల మొదట్లో రేషన్ అడిగిన వారికి రాలేదని చెప్పడం పరిపాటైంది. నెల చివరి దినాల్లో అడిగితే సరకు వచ్చి అయిపొయ్యిందనే సమాధాన మిస్తున్నారు. బ్లాక్ మార్కెట్‌లో చక్కెర కేజీ 14 రూపాయలకు, కిరోసిన్ 9 రూపాయలకు కొనవలసి వస్తున్నది. డీలర్ల వద్ద రెవిన్యూ శాఖ లంచాలు మరగడంతో దాడులు కరువై, ప్రజలు నష్ట పోయి డీలర్లు సంపాదించుకొని సుఖ పడి పోతున్నారు.

పంచాంగము

26 తేది బుధవారం రిపబ్లిక్ దినోత్సవము

జనవరి తిథులు

పుష్య శుద్ధ
తే 22 శని దశమి సా.గ. 5.20 వ
తే 23 ఆది ఏకాదశి సా.గ. 6.45 వ
తే 24 సోమ ద్వాదశి రా.గ. 7.40 వ
తే 25 మంగళ త్రయోదశి రా.గ. 8.05 వ
తే 26 బుధ చతుర్దశి రా.గ. 7.50 వ
తే 27 గురు పూర్ణిమ రా.గ. 7.20 వ
పుష్య శుద్ధ
తే 28 శుక్ర పాడ్యమి సా.గ. 6.20 వ

స్వయంపాకుల శ్రీనివాసులు

నా వంటి వాళ్ళి పట్టించుకునే రసికత్వం మీకు లేదు!

తెలుగు కథానాయిక పాత్రలు ధరిస్తూ ఇప్పుడు తల్లి వదిన వగైరా పాత్రలు ధరిస్తున్న కవిత "పాత నటీనటులకు తమిళనాడులో ఇప్పటికీ ఎంతో గౌరవం ఉంది. కాని, తెలుగులో అలా కాదు. నాయికా నాయకులు కొత్త వాళ్ళయినా వాళ్లకే ఎక్కువ మర్యాద. నాలాంటి కేరెక్టర్ ఆర్టిస్టులను పట్టించుకునే రసిక హృదయం లేదు తెలుగు వారికి" అంది.

డబ్బింగ్ చిత్రాల జోరు

గతంలో ఇతర భాషలలో హిట్ అయిన చిత్రాలను తెలుగులో ప్రవర్తిస్తింపచేయడానికి పోటీపడి ఎన్నో లక్షలు కుమ్మరించి హక్కులు కొనే వారు చాలా మంది నిర్మాతలు. కాని, పరిస్థితులు, నిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగి పోవడంతో అనేక మంది నిర్మాతల దృష్టి ఇప్పుడు డబ్బింగ్ మీద పడింది. ఇతర భాషా చిత్ర రంగంలో, చిత్ర నిర్మాణంలో కొత్త ఊపిరి, కథనంలో కొత్త వంపులు, చక్కటి సాంకేతిక విలువలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. ఇక "రోజా, జెంటిల్‌మేన్" చిత్రాల సంగీతం మన వారిని ఎంతగా ఆకట్టుకున్నాయో అందరికీ తెలుసు. రెండు వారాలైనా ఆడలేని స్ట్రెయిట్ చిత్రాల వల్ల థియేటర్లకు ఏర్పడిన ఫీడింగ్ లోటును ఈ అనువాద చిత్రాలు పూర్తి చేస్తున్నాయి. ఈ చిత్రాలే కాస్త మెరుగని ప్రేక్షకులలో అభిప్రాయం ఏర్పడటం వల్ల ఈ డబ్బింగ్ చిత్రాలకు పన్ను ఎక్కువైనా, రాబడికి లోటు ఉండదని రూఢి అయ్యింది.

ప్రెసిడెంటు గారి అల్లుడులో శారద, గొల్లపూడి, చలపతిరావు

మద్రాసు రైలెక్కాల్సిందేనా?

చిత్ర పరిశ్రమ పై టర్నోవర్ టాక్స్‌ను ప్రభుత్వం విధించి నందుకు నిరసనగా జనవరి 10 వ తేదీన రాష్ట్రంలోని థియేటర్లు, స్టూడియోలు, లేబరేటరీలు మూసి, షూటింగ్, రికార్డింగ్ వగైరాలను కూడా ఆపు చేయాలని రాష్ట్ర చిత్ర పరిశ్రమ యాక్షన్ కమిటీ నిర్ణయించింది. ఐతే ముఖ్యమంత్రి తరపున సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు డి. శ్రీనివాస్ ఈ విషయమై పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో బంద్ విరమించ బడింది. సినిమా రంగంలో అసలు అమ్మకం పన్ను అంటూ లేనప్పుడు అమ్మకం పన్ను కట్టే వాళ్ళకు విధించే టర్నోవర్ టాక్స్ చిత్ర పరిశ్రమకు దేనికని పలువురు చిత్రప్రముఖుల ప్రశ్న. తమిళనాడులో, మహారాష్ట్రలో, ఒరిస్సాలో అమ్మకం పన్ను చట్టం చిత్ర పరిశ్రమకు దూరంగా ఉంచి. మరి, మన రాష్ట్రంలో రెవిన్యూ కోసం ఈ అదనపు భారాన్ని వేస్తే, తెలుగు గడ్డ పై చిత్ర పరిశ్రమ ఎలా స్థిరపడుతుందని అందరి ఆందోళన. ఇక మద్రాసుకు తిరుగు ప్రయాణం చేయడమేనా గత్యంతరం అనే ముందు నుంచి అందరూ అనుమానిస్తూనే ఉన్నారు. అందుకే హైదరాబాదులో స్వంత భవనాలు సమకూర్చుకున్నా మద్రాసులోని సొంత భవనాలను అద్దెకు ఇవ్వకుండా కొందరు ఉన్నారు. మొత్తం మీద తెలుగు సినిమా రంగం తుఫానులో చిక్కుకున్నట్లయింది.

అభిమాన సంఘాలను ప్రోత్సహించని హీరో

34 ఏళ్ల క్రితం ఒక డిసెంబరులో శోభన్‌బాబు "భక్త శబరి" చిత్రంతో సినిమా రంగంలో ప్రకాశించారు. దాదాపు 200 చిత్రాలలో కథానాయకుడుగా నటించినా ఇంత వరకు ఆయన అభిమాన సంఘాలను ప్రోత్సహించలేదు. అందుకు ఆయనిచ్చే సమాధానం "అభిమానం అనేది మనసులో ఉండాలే గాని, వెర్రి స్థాయికి చేరకూడదు. ఈ అభిమాన సంఘాల వాళ్ళు ఎంతో భవిష్యత్తు గల యువకులు. వాళ్ళు చదువును పాడు చేసుకుని పెద్దలు సంపాదించిన డబ్బును అభిమానం పేరిట ఎందుకు తగలెయ్యాలి? అందుకు ప్రత్యుపకారంగా సినిమా తారలు వాళ్లకు ఏం [illegible]? [illegible]

కొరవ 10 పేజీలో

రోజా వజ్రపు ఉంగరంలోని అక్షరాల అర్థమేమి?

రోజా చేతికున్న వజ్రపుటుంగరం, రిస్ట్ వాచీల పై "ఆర్.కె.ఎస్." అనే అక్షరాలు కొట్టొచ్చినట్లు కనబడుతూంటాయి. "అంటే ఆర్.కె. సెల్వమణి - అనుకోవచ్చా"? అని ఎవరైనా అడిగితే, "ఆ డైరక్టర్ పేరు ఎందుకనుకోవాలి? నా సోదరుల పేర్లు, రాంప్రసాద్, కుమారస్వామి, నా అసలు పేరు శ్రీలత. ఈ పేర్ల మొదటి అక్షరాలే" అంది.

ప్రెస్ ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీసేటప్పుడు చాలా మంది తారల తల్లులు ఫ్రేమ్‌లోకి రాకుండా కాస్త దూరంగా తప్పుకుంటారు. ఇందుకు విరుద్ధంగా రోజా తల్లి, రోజా పక్కన నిలుచొని, "నేను కూడా బాగా పడేటట్లు ఫోటో తీయండి" అంటుంది. అలాగే ఒకరిద్దరు ఫోటో తీసి, ప్రింట్ తీసేటప్పుడు ఆ తల్లిని తొలగించిన సంఘటనలున్నాయి.

వెండి తెరపై సుహాసిని చెల్లెలు

"ఇందిర" అనే చిత్రానికి స్క్రిప్టు సిద్ధం చేసుకొని దర్శకత్వం వహించబోతున్న సుహాసిని ఆ చిత్రంలో తన బాబాయ్ కూతురు అనూహాసన్‌కు నాయికగా పరిచయం చేస్తోంది. అనూహాసను సుహాసినికి వరుసకు చెల్లెలేనా లేక వారసురాలు కూడానా అనే విషయాన్ని త్వరలో కాలం నిర్ణయిస్తుంది.

ఓల్డ్ ఈజ్ గోల్డ్

నెల్లూరీయుడు డైరక్టర్ పి. చంద్రశేఖర రెడ్డి సమకూర్చిన కథతో కె. అజయకుమార్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంతో అనూరాధా ఫిలిమ్స్ డివిజన్ నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ జనవరి 16 నుంచి జరుగుతోంది. ఇందులో శోభన్ బాబు, జయసుధ, జయప్రద చాలా కాలం తర్వాత కలసి నటిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే.

కృష్ణ నటన బాగుందండోయ్!

నెంబర్ వన్

తన అభిమానుల చేత మాత్రమే సూపర్ స్టార్‌గా కీర్తింపబడే డేరింగ్ హీరో కృష్ణ దాదాపు మూడొందల చిత్రాలలో నటించడం పూర్తవుతున్నా, పట్టుమని పది చిత్రాల్లో కూడా ఆయన నటనా వైదుష్యాన్ని ప్రేక్షకులు చూసి వుండరు. దానికి నటుడినే తప్పు పట్టాల్సిన పని లేదు. దర్శక నిర్మాతలు, రచయితలు, సాంకేతిక నిపుణులు, చెత్త సినిమాలను అభిమానించే ప్రేక్షకులు కూడా కారణమన్నది వేరే సంగతి. యువతరం నటులు వెండి తెర పై దూసుకు రావడం మొదలెట్టాక మొదటి, రెండో తరం నటులు దాదాపు కనుమరుగై, రంగు పిచ్చి వదలక సంవత్సరానికి ఒకటో రెండో చిత్రాల్లో మాత్రం నటిస్తున్నారు. ఈ సంవత్సరం సంక్రాంతి రేస్‌లో విడుదలైన చిత్రాల్లో అనూహ్యంగా కృష్ణ నటించిన నెంబర్ వన్ ఇతర చిత్రాలను బీట్ చేస్తున్నది. యాదృచ్ఛిక పడిలో పడిన కృష్ణ తనదైన బాణీలో కాకుండా కొత్తగా నటించడం యువదర్శకుడు ఎస్.వి. కృష్ణారెడ్డి వెరైటీ టేకింగ్ అనాలి. రోత పుట్టని హాస్యం, వినుల విందైన సంగీతం చిత్ర విజయానికి దోహద పడ్డాయని చెప్పవచ్చు.

వాస్తవంగా కృష్ణ పాటలకు డాన్స్ చేస్తూ చేతులూపుతుంటే

అల్లూరు రహీం

ప్రేక్షకులు నవ్వడం సహజం; అటువంటిది నెంబర్ వన్‌లో చేసిన డాన్స్‌లకు ముచ్చట పడుతూ చప్పట్లు కొడతారు. కథ కలగూర గంపైనా దర్శకుడు బిగువైన సన్నివేశాలతో నడిపిన కథనం ప్రేక్షకులు చివరి వరకు చిత్రం చూసేట్టు చేస్తుంది. కడుపుబ్బా నవ్వించే హాస్య సన్నివేశాలు - కోవలోనివే. కృష్ణను పాటల్లో అర్జునుడు, జార్జ్ రాజా, శివాజీ, ఛార్లీ చాప్లిన్, వీరోలానే కాకుండా వందకు పైగా అల్ట్రా మాడర్న్ దుస్తులలో చూపించి ఆయన అభిమానులకు కనువిందు చేశారు దర్శకుడు. పురందరికి నీతి చెప్పే నెంబర్ వన్ పెళ్లి చేసుకోకుండానే హీరోయిన్‌ను తన ఇంట్లో వుంచుకోవడం, మెకానిక్ అయ్యి విలువైన ట్రిమ్ డ్రస్సులలో కనపడటం అసహజమే! ఏది ఏమైనా నంబర్ వన్ వంటి వెరైటీ చిత్రంలో నటించిన కృష్ణ, నిర్మాత వెంకటేశ్వర రావుల డేరింగ్‌ను ప్రశంసించాలి.

మెకానిక్ విజయ్ (కృష్ణ) తన తల్లిదండ్రులు చనిపోయాక తన తమ్ముడు రవి (రాజా రవీంద్ర), చెల్లెలు లత (లతశ్రీ) పోషణ బాధ్యతలు చేపట్టి ప్రయోజకులను చేస్తాడు. మహర్షి రాఘవతో తన చెల్లెలి పెళ్లి చేసాక ఆ కుటుంబానికి కోటి రూపాయల ఆస్తి కలసి వస్తుంది. ఆమె అత్త మామలు (వై. విజయ, శర్మ) అకాలసిరితో మనసు మార్చుకొని

కొరవ 10 పేజీలో

ఎంత ఆవేదన రగలకుంటే ఆమె అగ్నికి ఆహుతౌతుంది?

దాగానే వెంటనే సజాగును శీర్షిక చదువాలనిపిస్తున్నది. ప్రతి వారం ఈ శీర్షికలో రాష్ట్రస్థ విషయాలు వారానికి చదువుతుంటే మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఇవే ధోరణిలో కలకాలం ఈ శీర్షిక కొనసాగాలని మా ఆకాంక్ష.

నెల్లూరు -ఆర్. లక్ష్మి

హృదయం రగిలి పోతుంది

14 తేది 'జమీన్‌రైతు' మీరు రాసిన ఆమె చావలేదు, పోలీసులే చంపారు వార్త చదువుతుంటే ఆవేశంతో హృదయం రగిలి పోతుంది. ఒక నిరుపేద యువతి మీద అంత పైశాచికంగా వ్యవహరించడానికి ఆ రాక్షసులకు చేతులెలా వచ్చాయి. వేల రూపాయల జీతాలు వాటికి రెండింతలు మామూళ్లు మెక్కుతుండినా పోలీసులుంటేది. అసహాయురాలు కాబట్టి ఆత్మాహుతి చేసుకొంది అదే తిరగబడితే లక్షణముంటే ఒక నక్సలైటేనా! పట్టణం నడి బొడ్డులో ఇంత పైశాచిక చర్య జరిగితే మొన్నటికి మొన్న మహిళా హక్కుల కోసం రాష్ట్ర సదస్సు జరిపిన పార్టీ నాయకులు, వెంకటేశ్వర పురం తమ కంచుకోటగా చెప్పుకొనే కమ్యూనిస్టులు, అధికార పార్టీకి చెందిన ఏ ఒక్కరూ నోరు విప్పలేదే? సామాన్యుల పట్ల పార్టీల కుండే ప్రేమ ఈ సంఘటన ద్వారా బట్ట బయలవుతుంది. మహిళా సంఘాలైన ముందడుగు వేయకుంటే ఎలా చెప్పండి.

కొవ్వూరు -శ్రీనివాసులు రెడ్డి

మహిళా సంఘాలు నిద్రపోతున్నాయా?

గతవారం మీ పత్రికలో ప్రచురితమైన ఆత్మాభిమానం గల మహిళ శేషమ్మ ఆత్మాహుతి ఘటన హృదయాలను ద్రవింప జేసింది. నడి వీధిలో ఒక మహిళకు అన్యాయం జరుగుతుంటే అడ్డుకొనే వారు లేక పోవడం. రక్షించ వలసిన చట్టం కూడా ఈ ఘోరానికి చేయూత నివ్వడం క్షమించరాని నేరం. తరచూ పేపర్లలో ప్రకటనలు గుప్పిస్తుండే మహిళా సంఘాలు, అభ్యుదయ వేదికలు, యువతీ మండళ్లు స్పందించి ఏమైనా చేశాయా? ఏదో ఒక ప్రయోజాన్ని ఆశించి తప్ప వాస్తవ బాధితులకు సహాయం చేసిన చరిత్ర వీటికి లేదు. అందువల్లే స్త్రీ జాతి తరతరాలుగా అణగదొక్క బడుతూనే వుంది.

నెల్లూరు -కె. మమతా రెడ్డి

జనవాణి

(3 పేజీ కొరవ)

బస్సుల్లో పొగ త్రాగనీయకండి

ఆర్టీసీ బస్సుల్లో పొగ త్రాగనీయకూడదని రాసి వుంటారు కాని అది ఎంత మాత్రం అమలు జరగడం లేదు. కనీసం డ్రైవర్లు, కండక్టరు కూడా ఈ నియమం పాటించడం లేదు. పొగ అంటే గిట్టని వారు దీనివల్ల పడరాని పాట్లు పడుతున్నారు. వారించ వలసిన కండక్టరే తాగేవాళ్లకు మద్దతివ్వడం బాధను కలిగిస్తుంది. ప్రభుత్వానికి ఈ నియమాన్ని అమలు పరచే దమ్ములు లేనప్పుడు ఆ బోర్డులు తుడిచి వేయడమే బెటరు.

దామెగుంట -పోట్ల శ్రీహరి

గూడూరులో దోమల మోత

గూడూరు టౌన్ ప్రజల పై దోమలు పగబట్టినట్లుంది. పగలు, రాత్రి తేడా చూపకుండా ప్రజలను కుట్టి రోగాల పాలు చేస్తున్నాయి. మునిసిపాలిటీలో ప్రజాప్రతినిధులెవరూ లేక పోవడం వల్ల అధికార వర్గం చెత్తా చెదారాలను తొలగించడం, కాలువలు శుభ్ర పరచడాన్ని ఎప్పుడో మరచి పోయింది. దీంతో దోమలు దిన దిన ప్రవర్ధమాన మవుతున్నాయి. ఇకనైనా ప్రజల గోడును అధికార వర్గం పట్టించుకోమని మనవి.

గూడూరు -ఎల్.వి. సుబ్బయ్య

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

ఆత్మకూరు

14 తేది రాయబారం. నారదుని గానం ఆకాశంలో లీనమైంది కృష్ణుని అభినయం స్థాణుష యీశ్వరుని మూర్తిలో మిళితమైంది. రంగనాథ కుమారి గారి పాట గురావ రెడ్డి హార్మోనియంలో కలసి పోయింది. శెలవు

-పొరుగూరు ప్రేక్షకుడు

పేడూరు

41 లో గ్రాండ్ హార్వెస్ట్ రాఫిల్స్ లాటరీలో వచ్చిన బహుమానాలు ప్రెసిడెంటు బోర్డువి కాదు తనవే అన్నాడు. ఆ మొదలైన విషయాలు యిపుడు బైటబడితే అల్లాహో అగ్బర్ అంటున్నాడు. ఇలా అక్రమాలు చేసేవారిని మన్నిస్తే కథ అడ్డంగా తిరుగుతుందని పై వుద్యోగస్తులు గమనింతురు గాక.

-ఒ.వి.

పెళ్లిళ్ల పురాణం

నెల్లూరు నామినేటడ్ జిల్లా బోర్డు ప్రెసిడెంటున్నూ, పంట కాపు, మైకా వ్యాపారం, అల్లూరు, పొణకా గోవింద రెడ్డి గారు తన కుమార్తెను, చిత్తూరు జిల్లా తిరుపతి దేవస్థాన నామినేటెడ్ కమిటీ అధ్యక్షులున్నూ పాకనాటి కాపులు, భూస్థితి, ధనాఢ్యులు, చదుము కాపురస్తులు రఘునాథ రెడ్డి గారి పుత్రునికిచ్చి వివాహం జేస్తారనే వార్త ధృవబడ్డది. కట్నాలు, కానకలు యేమీ లేవు. వరుడు విద్యాధికుడు గూడ. కావున అమ్మాయి అదృష్టవంతురాలే.

ఈ మాట మీనం, మేషం, మిధునం, లెక్క పెట్టి నేను ఎప్పుడో జోస్యం జెప్తె అందరు నా మీద కన్నెర్రజేశారు. యిప్పుడే మంటారండీ?



చిత్రసమీక్ష

(9 పేజీ కొరవ)

తమ కొడుకుకి వేరే పెళ్లి చేసి కట్నం గడించను పథకాలు రచిస్తారు. లాయర్ వీరాస్వామి (కోట శ్రీనివాస రావు) సహాయంతో నిరుద్యోగి (శివాజీ రాజా) పాచిక ప్రయోగించి లతశ్రీ కాపురం కూలుస్తారు. అప్పటి వరకు రోడ్లో బుల్లెట్ వేసుకొని తిరుగుతూ, మాడల్ గర్ల్ చిత్ర (సౌందర్య) తో డ్యూయెట్లు పాడుకొంటుండే విజయ్ ఆవేశంతో రగిలి పోయి రంగంలోకి దుముకుతాడు. చెల్లెలి కాపురం కూల్చేందుకు కారణమైన లాయర్ వీరాస్వామి కూతురు రాధ (ప్రతిభ) కు తన తమ్ముడితో పెళ్లి జరిపించి ఎత్తులకు పై ఎత్తులు వేసి చెల్లెలి కాపురం సరిదిద్దడంతో చిత్రం పరిసమాప్త మవుతుంది.

దర్శకుడు కథకు కొన్ని పిట్టకథలు జతచేర్చాడు. వాటిలో ఖల్‌నాయక్ (బాబూమోహన్) దాసు (బ్రహ్మానందం), పని పిల్లవాడు(అలీ), విలన్ (మహేష్ ఆనంద్), గురువులు (రాజనాల, నాగభూషణం) [illegible]. బ్రహ్మానందం శాడిస్ట్ బాస్ వెస్టన్ మ్యూజిక్‌లో పూజ చేయడం, పేపర్ చింపించి తిరిగి అతికించ మనడం, ఎలుకలు వండి తినమనడం, ఫ్రిజ్‌లో తలపెట్ట మని తలతిక్క సలహాలిస్తుండడం వాటికి బ్రహ్మానందం స్పందన తమాషాగా వుంటుంది. బాబూమోహన్ ఖల్‌నాయక్ గెటప్, కోటశ్రీనివాస రావు, అలీ హాస్యం కడుపుబ్బ నవ్విస్తుంది. సోలో మ్యూజిక్‌లో సాగిన భువన చంద్ర, సీతారామ శాస్త్రి, జొన్నవిత్తుల రాసిన పాటల్లో 'అందమైనది ముందర వుంది' "హాహా బంగారీ మామ" "చాంగు భళ" బాగున్నాయి. విలన్ పై చిత్రీకరించిన ఎంత గాటు ప్రేమయో కాలోగేట్ జెల్ ప్రకటన ధోరణిలో తీసాడు. కృష్ణకు చక్కగా మేకప్ చేయడం: మాధవరావు, గాడీ కాస్ట్యూమ్స్: సుచిత్ర దాస్, కిషోర్‌బాబు కళానైపుణ్యం కూడా చిత్ర విజయంలోతమ కృషి కూడా వుందని నిరూపించాయి.

సినిమా

(9 పేజీ కొరవ)

నేను ఈ సంఘాలను ప్రోత్సహించలేదు. అయినా నాకు అసంఖ్యాక అభిమానులున్నారని చాలా మంది అంటుంటారు అది చాలు నాకు. నేను చదువుకునే రోజుల్లో అప్పటి హీరోలు కొందరికి అభిమానిని అయినా. నేనెప్పుడూ చదువును అశ్రద్ధ చేయలేదు. అభిమాన సంఘాలు స్థాపించి, ఆ వెర్రితో నేను సదా మునిగి తేలుతూంటే నేడూ ఈ స్థితికి వచ్చే వాడినా?" ఈ నటభూషణుడు చెప్పిన హితవచనాల గురించి అభిమాన సంఘాల వారందరూ ఆలోచించాలి.

అచ్చా రమ్యకృష్ణ

రమ్యకృష్ణ "ఖల్‌నాయక్" హిందీ చిత్రంలో కాస్త కనిపించింది. ఆ తర్వాత రెండు మూడు హిందీ చిత్రాలలో కొత్తగా బుక్ అయిందో - లేదో, ఆమెను ఎవరు పలకరించినా అచ్చా అనే ఊతపదం వినిపిస్తుంది. ఏం చెప్పినా ముందు అచ్చా అంటుంది. అంచేత ఈమెకు అచ్చా రమ్యకృష్ణ అని కొందరు పేరెట్టారు!



పర్నా రాధాకృష్ణయ్య గారు

(T.C. రాధయ్య, S.C. Rly)

Chief Ticket Inspector - Vijayawada

18 - 1 - 94 తేదీ మంగళవారం స్వర్గస్థులైనారు.

బంధుమిత్రులు తెలియ గోరుతాము

పర్నా రాజయ్య

మరియు కుటుంబ సభ్యులు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,